


మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 214 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | బుధవారం 30 జూలై 2025 | వెల : 2-00



## ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సమావేశం
## డీకే శివకుమార్ దూరం!

- అభివృద్ధి పనుల నిమిత్తం ఒక్కో ఎమ్మెల్యేకు రూ. 50 కోట్ల గ్రాంట్ ఇవ్వనున్నట్లు సీఎం వెల్లడి
- నిధుల కేటాయింపుకు సంబంధించి విధానసౌధలో సమావేశం కానున్న ఎమ్మెల్యేలు
- డీకే శివకుమార్ దూరంగా ఉండటంపై కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఆందోళన

## బుల్లెట్‌కు బుల్లెట్టే
# సమాధానం


### ఉగ్రవాదుల్ని మట్టిలో కలిపేయడానికి ముహూర్తం కావాలా ఏంటి?

- ఈ వర్షాకాల సమావేశాలు భారత్ విజయోత్సవానికి నిదర్శనం
- ఆపరేషన్ సిందూర్ విజయానికి ప్రతీకగా విజయ్ ఉత్సవ్
- మన సైనికులు ఉగ్రవాదుల్ని మట్టిలో కలిపారు
- ఆపరేషన్ సిందూర్‌ను దేశం మొత్తం విజయోత్సవాలు చేసుకుంటోంది.
- ఆపరేషన్ సిందూర్: ట్రంప్ ప్రమేయం లేదు
- కాంగ్రెస్‌కు హెడ్‌లైనే గతి.. మాస్టర్ మైండ్‌కు నిద్ర కరువైంది



ఉగ్రవాదులను మట్టిలో కలిపినందుకు భారత్ విజయోత్సవాలు చేసుకుంటోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడం, భారత సేనల శౌర్య, ప్రతాపాల ప్రదర్శన తర్వాత విజయోత్సవాలు చేసుకుంటున్నామన్నారు. 140 కోట్ల భారతీయుల ఐక్యత, ఇచ్ఛాశక్తి ఫలాలతో భారత్ విజయోత్సవాలు చేసుకుంటోందని తెలిపారు.

2లో..



## 21 మందికి స్ట్రెయిట్ వార్నింగ్

- మళ్లీ మళ్లీ గెలిచి అసెంబ్లీకి రావొచ్చు
- ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యేగా మిగిలిపోతామంటే మీ ఇష్టం

స్వర్ణసాగరం విజయవాడ

మీరు బాగా పనిచేస్తే.. పార్టీకి మేలు. మీ పొలిటికల్ ఫ్యూచర్ బాగుంటుంది. మళ్లీ మళ్లీ గెలిచి అసెంబ్లీకి రావొచ్చు. ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యేగా మిగిలిపోతామంటే మీ ఇష్టం. అంటూ ఎమ్మెల్యేలకు పదే పదే వార్నింగ్ ఇస్తూ వస్తున్నారు సీఎం చంద్రబాబు. ఇప్పటికే పలుసార్లు ఎమ్మెల్యేలతో భేటీ అయి..అలర్ట్ చేస్తూ..వార్నింగ్‌లు ఇస్తూ వచ్చిన చంద్రబాబు..ఇప్పుడు ఏకంగా వన్ టు వన్ మీటింగ్‌లు పెట్టుకున్నారు. ఇప్పటివరకు 21మంది ఎమ్మెల్యేలతో విడివిడిగా భేటీ అయిన సీఎం.. ఎమ్మెల్యేల పనితీరు..వారి మీద వచ్చిన ఆరోపణలు..క్యాడర్‌కు అందుబాటులో ఉన్న తీరు..ప్రభుత్వ పథకాలపై ప్రచారం వంటి వాటిపై ఆరా తీశారట. తనకు ఉన్న ఇన్ఫర్మేషన్, గ్రౌండ్ రిపోర్ట్ ప్రకారం ఎమ్మెల్యేలకు ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇస్తున్నారట. - మిగతా3లో

## బీహార్ ఓటర్ల జాబితా సవరణలో తప్పులు జరిగితే జోక్యం చేసుకుంటాం



- ఓటర్ల జాబితాను స్పెషల్ ఇంటెన్సివ్ రిజవిజన్ పేరుతో సవరించేందుకు కేంద్ర ఎన్నికల సంఘానికి అధికారం ఉన్నది
- ఈసీ చట్ట ప్రకారం పని చేస్తుంది
- ఈ సవరణ లక్ష్యం భారీగా కొత్త ఓటర్లను జాబితాలో చేర్చడమే ఉండాలిగానీ, భారీగా ఓటర్లను జాబితా నుంచి తొలగించడం ఉండకూడదు



## తప్పంతా కేంద్ర ప్రభుత్వానిదే

- భారత సైన్యం ఎటువంటి తప్పు చేయలేదు.
- మన సైనికుల్ని యుద్ధానికి పంపి.. వారి చేతులు కట్టేశారు: రాహుల్
- భారత్-పాక్‌ల యుద్ధాన్ని ఆపానని ట్రంప్ ఇప్పటికి 29 సార్లు చెప్పారు
- ట్రంప్ అబద్ధాలు చెబుతున్నప్పుడు మోదీ తిరిగి ఎందుకు ప్రశ్నించడం లేదు
- ఇందిరాగాంధీ ప్రదర్శించిన ధైర్య సాహసాల్లో 50 శాతం కూడా మోదీ చూపించలేదు.

## పవన్ కల్యాణ్ న్యూ ప్లాన్



- ఏనుగుల గుంపు కదలికలపై వాట్సాప్ ద్వారా హెచ్చరికలు..
- ఏనుగులు ఎటువైపు వెళు తున్నాయనేది పరిశీలించడానికి డ్రోన్ టెక్నాలజీ
- ఏనుగుల గుంపు తిరుగుతూ పొలాలు ధ్వంసం చేసిన ఘటనను అధికారులు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు వివరించారు.
- అవి వెళ్లే అవకాశం ఉన్న మార్గాల్లోని గ్రామాలవారిని అప్రమత్తం చేయడంలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలి

స్వర్ణసాగరం అమరావతి

చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఏనుగులు గుం పులు గుంపులుగా సంచరిస్తున్న క్రమంలో అటవీ శాఖ ఉన్నతాధికారులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మంగళవారం రాష్ట్ర సచివాలయంలో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. చంద్రగిరి నియోజకవర్గం పరిధిలో ఏనుగుల గుంపు తిరుగుతూ పొలాలు ధ్వంసం చేసిన ఘటనను అధికారులు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు వివరించారు. డ్రోన్ ద్వారా ఏనుగుల గుంపు కదలికలను పరిశీలిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఏనుగులు - మిగతా3లో

## 18 ఏండ్ల తర్వాత.. జులై నెలలోనే సాగర్ 26 క్రస్ట్ గేట్లు ఎత్తివేత

- జులై నెలలోనే 26 క్రస్ట్ గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేయడం 18 ఏండ్ల తర్వాత ఇదే తొలిసారి
- ఇక సాగర్ గేట్లు ఎత్తడంతో.. ఆ దృశ్యాన్ని చూసేందుకు స్థానికులు, పర్యాటకులు భారీ సంఖ్యలో తరలివచ్చారు
- ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 590.00 అడుగులు కాగా, ప్రస్తుతం 586.60 అడుగులు





## పార్టీ తరఫున త్వరలో యాప్ విడుదల చేయబోతున్నాం

- వైఎస్ జగన్ సంచలన ప్రకటన
- ప్రభుత్వ వేధింపులు జరిగినా, అన్యాయం జరిగినా.. వెంటనే యాప్‌లో నమోదు చేయొచ్చు

## అవకాశాల గని
# ఆంధ్రప్రదేశ్

- అమరావతి అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామిగా ఉంటుంది
- 2019 తర్వాత ఏపీలో వచ్చిన ప్రభుత్వం నుంచి సహకారం ఆగిపోయింది
- సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన ఫలప్రదం కావాలి
- సింగపూర్ దేశ మంత్రి టాన్సీ లెంగ్ వెల్లడి





స్వర్ణసాగరం అమరావతి

సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనలో ఉండగానే ఆ దేశ మానవనరులు, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి టాన్సీ లెంగ్ కీలక ప్రకటన చేశారు. వివిధ రంగాల్లో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేయడానికి సంసిద్ధతను వ్యక్తం చేయడమే కాకుండా.. గత ప్రభుత్వ విధానాలను ప్రస్తావిస్తూ ఎక్స్ వేదికగా సింగపూర్ మంత్రి చేసిన ప్రకటన ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఆంధ్రప్రదేశ్, అమరావతి అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యంగా ఉండేందుకు సిద్ధంగా ఉందని ఆ దేశ ట్రేడ్ ఇండస్ట్రీ శాఖలోని మానవ వనరులు, శాస్త్రసాంకేతిక మంత్రి టాన్ సీ లెంగ్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిగిన సమావేశంపై ఎక్స్ హ్యాండిల్ లో ట్వీట్ చేసిన ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో ఏపీతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు వెల్లడించారు. వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, పునరుత్పాదక ఇంధనం లాంటి రంగాలు పెట్టుబడులకు అనుకూలమని టాన్సీ లెంగ్ పేర్కొన్నారు. భారత్ లో అత్యంత వేగంగా ఎదుగుతున్న రాష్ట్రాల్లో ఒకటైన ఏపీలో ఫుడ్ ఎంపైర్, ఎవర్ - మిగతా3లో

## ఆగస్టు 8 నాటికి..
# హైకోర్టు, అసెంబ్లీ కాన్సెప్ట్ డిజైన్లు

### సచివాలయ నిర్మాణానికి సంబంధించి కూడా..గుత్తేదారులతో కలసి ఫోస్టర్స్ సంస్థ తుది రూపు
### మూడేళ్లలో పూర్తిచేయాలన్న లక్ష్యంతో అడుగులు



స్వర్ణసాగరం అమరావతి

అమరావతిలో కీలకమైన శాశ్వత హైకోర్టు, అసెంబ్లీ, సచివాలయ టవర్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. వీటికి గత తెదేపా ప్రభుత్వ హయాంలో లండన్‌కు చెందిన ఫోస్టర్స్ సంస్థ డిజైన్లు రూపొందించింది. ప్రస్తుతం టెండర్లు ముగిసి, గుత్తేదారులు పనులు మొదలుపెట్టారు. అంతర్గత నిర్మాణాలకు సంబంధించి నమూనాలను ఖరారు చేసి ఇచ్చేందుకు ఫోస్టర్స్ సంస్థ ఇటీవల కాంట్రాక్టర్లు, కన్సల్టెంట్లతో వర్క్‌షాప్ నిర్వహించింది. ఇందులో అసెంబ్లీ, హైకోర్టుకు సంబంధించి కాన్సెప్ట్ డిజైన్లు కొలిక్కి వచ్చాయి. వచ్చే నెల 4న ఆ సంస్థకు చెందిన మరో ప్రతినిధి బృందం రానుంది. వీరు సచివాలయ టవర్ల నమూనాలను ఖరారు చేయనున్నారు. ఆగస్టు 8 నాటికి మూడు నిర్మాణాలకు సంబంధించి కాన్సెప్ట్ డిజైన్లు ఖరారు కానున్నాయి. - మిగతా3లో

# బుల్లెట్‌కు బుల్లెట్టే సమాధానం

**న్యూఢిల్లీ:** రాహుల్ గాంధీకి ప్రధాని మోదీ కౌంటర్ ఇచ్చారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పిలుపుతో భారత్-పాక్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగిందంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఆ పార్టీ ఇతర ఎంపీలు చేస్తున్న వ్యాఖ్యలపై ప్రధాని మోదీ లోక్‌సభలో మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్‌ను ఆపమని ఏ ప్రపంచాది నేతలు చెప్పలేదని స్పష్టం చేశారు. మంగళవారం లోక్‌సభలో ఆపరేషన్ సిందూర్‌పై కొనసాగుతున్న చర్చలో ప్రధాని మోదీ మాట్లాడారు.
ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో జరుగుతున్న చర్చపై మోదీ మాట్లాడుతూ.. ఈ వర్షాకాల సమావేశాలు భారత్ విజయోత్సవానికి నిదర్శనం. ఆపరేషన్ సిందూర్ విజయానికి ప్రతీకగా విజయ్ ఉత్సవ్. మన సైనికులు ఉగ్రవాదుల్ని మట్టిలో కలిపారు. ఆపరేషన్ సిందూర్‌ను దేశం మొత్తం విజయోత్సవాలు చేసుకుంటోంది. ఉగ్రస్థావరాలను మనసైన్యం నేలమట్టం చేసింది. 140కోట్ల మంది భారతీయులు నాపై నమ్మకం ఉంచారు. సైన్యం వెనుక దేశ ఉంది. మతం కోణంలో పహల్గాంలో టూరిస్టులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. శత్రువుకు ఊహకు అందని విధంగా శిక్ష విధించాం. సైనికులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చాం.

### పాక్ బిత్తర పోయింది

'పహల్గాం ఉగ్రదాడికి ప్రతీ కారం తీర్చుకుంటామని చెప్పాం.. చేసి చూపించాం. పాక్‌లోకి చొచ్చుకెళ్లి ఉగ్రస్థావరాల్ని ధ్వంసం చేశాం. పాక్‌లోని ఉగ్రవాదుల హెడ్ క్వార్టర్స్‌ను కూల్చేశాం. కలుగులో దాక్కున్న ముష్కరులకు పొగపెట్టిమరీ మట్టిలో కలిపాం. పథకం ప్రకారం ఆపరేషన్ సిందూర్. భారత్ ప్రతీకార చర్యలను చూసి పాక్ బిత్తర పోయింది. ఆపరేషన్ సిందూర్ ముందు పాక్ తేలిపోయింది.ఆపరేషన్ సిందూర్ ముందుకు బ్లాక్ మెయిల్స్ పనిచేయవని చూపించాం' అని స్పష్టం చేశారు.

### కాంగ్రెస్‌కు హెడ్‌లైనే గతి


56 ఇంచ్‌ల చెస్ట్ ప్రధాని ఎక్కడా అంటూ కాంగ్రెస్ నాపై విమర్శలు చేసింది. పహల్గాం ఉగ్రదాడి విషయంలో కాంగ్రెస్ రాజకీయాలు చేసింది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత కాంగ్రెస్ నన్ను విమర్శించడమే పనిగా పెట్టుకుంది. ప్రపంచం మొత్తం కాంగ్రెస్‌ను కాదు.. దేశాన్ని సపోర్ట్ చేసింది. కాంగ్రెస్ హెడ్‌లైన్స్‌లో ఉండొచ్చు కానీ.. ప్రజల హృదయాల్లో నిలవలేదు.

### మాస్టర్ మైండ్‌కు నిద్ర కరువైంది

ఉగ్రవాదానికి ఊతం ఇస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని పాక్‌కు బదులిచ్చాం.మనం చేసిన దాడులనుంచి పాక్ ఎయిర్ బేస్‌లు ఇంకా కోలుకోలేదు. ఆపరేషన్ సిందూర్‌లో మన ఎయిర్‌ఫోర్స్ 100శాతం విజయం సాధించాయి. సిందూ నుంచి సిందూర్ వరకు పరాక్రమాన్ని ప్రదర్శించాం. ఆపరేషన్ సిందూర్ తర్వాత మాస్టర్ మైండ్‌కు నిద్ర కరువైంది.

### పాక్ ప్రాధేయపడింది

ఉగ్రవాదులతో పాకిస్తాన్ బంధం బహిరంగ రహస్యమే. ఉగ్రవాదాన్ని అణిచి వేయడమే భారత్ లక్ష్యం. మన మిస్సైల్స్ పాక్ మూల మూలల్లోకి చొచ్చుకుని వెళ్లాయి. మనం



ఆపరేషన్ సిందూర్‌తో స్పందిస్తామని పాక్ కలలో కూడా ఊహించలేదు. ఆపరేషన్ సిందూర్‌తో సైనికులు పాక్ ఉగ్రవాదుల్ని చీల్చి చెండాడారు. ఇక చాలు అంటూ డీజీఎంవో సమావేశంలో పాక్ ప్రాధేయపడింది. మన దాడులతో పాక్ కాళ్ల బేరానికి వచ్చింది. దయచేసి ఇంక దాడులు ఆపండి అంటూ ప్రాధేయపడింది.

### ఆపరేషన్ సిందూర్: ట్రంప్ ప్రమేయం లేదు

ఆపరేషన్ సిందూర్‌ను ఆపమని ఏ ప్రపంచాది నేతలు మాకు ఫోన్ చేయలేదు. మే9న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నాకు ఫోన్ చేశారు.నేను బిజీగా ఉన్నాను. వాన్స్ చాలాసార్లు నాకు ఫోన్ చేశారు. పాక్ భారత్‌పై భారీ ఎత్తున మిస్సైళ్లతో దాడి చేయబోతోందని వాన్స్ నాకు చెప్పాడు. పాక్ దాడి చేస్తే తిప్పి కొడతామని చెప్పాను. పాక్ మూల్యం చెల్లించుకోక తప్పలేదు. ఆపరేషన్ సిందూర్ ఆన్‌లోనే ఉంది. పాక్ అజెండాను ఇంపోర్ట్ చేసుకునే పనిలో కాంగ్రెస్ ఉంది. ఆపరేషన్ సిందూర్ దాడి తాలూకా ఫొటోలు కావాలని కాంగ్రెస్ అడుగుతోంది. పాక్ మళ్లీ దుస్సహానికి పాల్పడితే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు.

### మన దేశ సామర్థ్యాలపై కాంగ్రెస్‌కు నమ్మకం లేదు

అధమ్ పూర్ బేస్‌పై దాడి అంటూ పాక్ అసత్య ప్రచారాలు చేసింది. ఆ మరుసటి రోజే నేను అక్కడి వెళ్లి మన సైనికుల్ని అభినందించారు. సుదీర్ఘ కాలం కాంగ్రెస్ దేశాన్నిపాలించింది. కానీ మనదేశ సామర్థ్యాలపై కాంగ్రెస్‌కు నమ్మకం లేదు. పాక్ తప్పుడు వార్తల్ని కాంగ్రెస్ నేతలు ఇక్కడ ప్రచారం చేశారు. ఒక్క పాక్ మిసైల్ కూడా భారత్‌ను టచ్ చేయలేదు.

### ముమూర్తం కావాలా ఏంటి?

ఆపరేషన్ మహాదేవ్‌పై ప్రధాని మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. ఆపరేషన్‌లో భాగంగా భారత్ సైనికులు పహల్గాం ఉగ్రవాదుల్ని హతమార్చింది. నిన్న టెర్రరిస్టులను ఎందుకు చంపారని విపక్షాలు అడిగాయి. ఎన్నిగంటలు ఆపరేషన్ మహాదేవ్ చేపట్టారని అఖిలేష్ యాదవ్ అడిగారు. ఉగ్రవాదుల్ని మట్టుబెట్టడానికి ఏమైనా ముమూర్తం కావాలా?

### కాంగ్రెస్‌ను పీవోకేను కోల్పోయాం

కాంగ్రెస్ విధానం వల్ల పీవోకే విషయంలో భారత్ మూల్యం చెల్లించుకుంటోంది. కాంగ్రెస్ హయాంలో భారత్ పీవోకేని కోల్పోయింది. కాంగ్రెస్ వల్లే పీవోకే మనకు కాకుండా పోయింది.నెహ్రూ చేసిన తప్పులకు భారత్ ఇప్పటికీ మూల్యం చెల్లిస్తోంది.కాంగ్రెస్ వల్ల 33వేల చదరపు అడుగుల భూభాగాన్ని భారత్ కోల్పోయింది. కచ్చతీవును శ్రీలంకకు ఇందిర గిఫ్ట్‌గా ఇచ్చింది. పీవోకేను ఎప్పుడు వెనక్కి తెస్తారని అడుగుతున్నారు. పాక్‌కు నీళ్లు అప్పగించి భారత్‌లో సంకటస్థితి సృష్టించారు. సింధూ ఒప్పందం లేకుండా భారీ ప్రాజెక్ట్‌లు వచ్చేవి. నీళ్లు కాదు.. కాలువలు తవ్వేందుకు నెహ్రూ పాక్‌కు నిధులిచ్చారు. నెహ్రూ పాక్ అనుకూల విధానాలతో నిధి మనది.. నీళ్లు మనది పెత్తనం వాళ్లదా. నీళ్ల వివాదాల పరిష్కార బాధ్యతల్ని నెహ్రూ వరల్డ్ బ్యాంక్‌కు అప్పగించారు.

### టెర్రరిస్టుల ఏరివేతలో ఆ రెండు ఆపరేషన్‌లది కీలక పాత్ర

ఆపరేషన్ సిందూర్ కు సంబంధించి హెూంమంత్రి అమిత్ షా లోక్‌సభ లో చేసిన ప్రసంగంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఉగ్రవాదులను ఏరివేయడంలో ఆపరేషన్ మహాదేవ్ ఆపరేషన్ సిందూర్ కీలకపాత్ర పోషించాయని ప్రధాని అన్నారు. ఆపరేషన్ సిందూర్, ఆపరేషన్ మహాదేవ్ గురించి హెూంమంత్రి అమిత్ షా లోక్‌సభలో సుదీర్ఘ వివరణ ఇచ్చారని ప్రధాని మోదీ చెప్పారు. దేశ భద్రతపై భరోసా కల్పించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆయన తన ప్రసంగంలో సవివరంగా చెప్పారని ట్వీట్ చేశారు. అంతకుముందు లోక్‌సభలో అమిత్ షా ప్రసంగిస్తూ ప్రతిపక్షాల తీరుపై ధ్వజమెత్తారు. దేశం అభివృద్ధి చెందకపోవడానికి, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ ఉనికికి నెహ్రూనే కారణమని ఆరోపించారు. 1948లో భారత సైనిక దళాలు పీవోకేను చేజిక్కించుకునే స్థానంలో ఉన్నప్పటికీ అప్పటి ప్రధాని ఏకపక్షంగా కాల్పుల విరమణ ప్రకటించడంవల్ల ఆ అవకాశం చేజారిపోయిందని అమిత్ షా విమర్శించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ కూడా నెహ్రూ చర్యలను వ్యతిరేకించారని గుర్తుచేశారు. తూర్పు పాకిస్థాన్ విమోచన యుద్ధం సమయంలోనూ పీఓకేను దక్కించుకునే అవకాశం వచ్చినప్పటికీ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని చేజార్చుకుందని అన్నారు. ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో భారత్ శాశ్వత సభ్యత్వాన్ని పొందలేకపోవడానికి కూడా నెహ్రూనే కారణమని అమిత్ షా ఆరోపించారు. నెహ్రూ నిర్ణయాలవల్లే మనకు ఇంకా భద్రతామండలిలో శాశ్వత స్థానం దక్కలేదని చెప్పారు. యూఎన్ఎస్‌సీలో శాశ్వత సభ్యత్వం కోసం మోదీ నేతృత్వంలోని తమ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోందని తెలిపారు. దేశంపై ఉగ్రవాదులు కుట్రలకు పాల్పడుతుంటే చూస్తూ కూర్చోవడానికి ప్రస్తుతం ఉన్నది మన్మోహన్ సింగ్ ప్రభుత్వం కాదని, మోదీ ప్రభుత్వమని అమిత్ షా వ్యాఖ్యానించారు.

# ఆహ్వానం లేకుండా పాక్‌కు వెళ్లింది ఎవరు?

# సీజ్ ఫైర్ నిర్ణయం ఎవరిది?

పహల్గాం ఘటన.. పూర్తిగా భద్రతా వైఫల్యమేనని, పైగా అసత్య ప్రచారాలతో రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నాలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్‌లో మండిపడింది. ఆపరేషన్ సిందూర్‌పై చర్చలో భాగంగా.. ఇటు లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా, అటు రాజ్యసభలో ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే కేంద్రంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో రెండో రోజు చర్చలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ పాల్గొని ప్రసంగించారు. పర్యాటక ప్రాంతంలో భద్రత లేకపోవడాన్ని ప్రస్తావిస్తూ కేంద్రంపై ఆమె విమర్శలు గుప్పించారు. "ఈ అంశంపై రక్షణ శాఖ మంత్రి గంటసేపు మాట్లాడారు. అధికార కూటమి ఎంపీలు కూడా మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్, ఉగ్రవాదంపై పోరు, జాతీయ భద్రత, చరిత్ర.. ఇలా అంశాలన్నింటిపై మాట్లాడారు. కానీ, ఒక్క విషయాన్ని వదిలేశారు. అసలు ఆ దాడి ఎందుకు?.. ఎలా జరిగింది? అనేది.. ఏప్రిల్ 22వ తేదీన పహల్గాంలో కుటుంబ సభ్యుల కళ్లెదుటే 26 మంది చంపారు. అసలు ఆ ఉగ్రదాడి ఎందుకు.. ఎలా జరిగిందో మాత్రం కేంద్రం చెప్పడం లేదు. కశ్మీర్‌లో ఉగ్రవాదం ముగిసిన అంకమని, అక్కడ పర్యటించాలని ప్రభుత్వాలు కోరుతున్నాయి. కానీ.. జరిగింది మరొకటి. శుభం ద్వివేదీకి వివాహమై ఆరు నెలలే అయ్యింది. ఏప్రిల్ 22వ తేదీన అందరు పర్యాటకుల్లాగే ఆ జంట విహారంలో మునిగిపోయింది. సరిగ్గా అదే సమయంలో అడవుల్లో నుంచి వచ్చిన ఉగ్రవాదులు వాళ్లపై తెగబడ్డారు. భార్య కళ్ల ముందే శుభంను చంపేశారు. గంట వ్యవధిలో మరో 25 మందిని చంపేశారు. శుభం భార్య ఐశన్య ఓ మాట చెప్పింది.. నా కళ్ల ముందే నా ప్రపంచం చీకటి అయ్యింది. ఘటన సమయంలో అక్కడ ఒక్క భద్రతా సిబ్బంది లేరు. ఈ దేశం, ఈ ప్రభుత్వం మమ్మల్ని.. మా భద్రతను గాలికి వదిలేసింది అని. ఆమె అడిగిందే నేనూ అడుగుతున్నా..
ప్రతీరోజు 1,000 నుంచి 1,500 మంది పర్యటించే ఆ ప్రాంతంలో ఒక్క సైనికుడు కూడా కాపలాగా ఎందుకు లేదు?.
వాళ్లు ప్రభుత్వాన్ని నమ్మి అక్కడికి వెళ్తే.. ఈ ప్రభుత్వం దేవుడ్ని





మీద భారం వేసి వాళ్లను అలా వదిలేసిందా?.
ఉగ్రదాడికి రక్షణమంత్రి, ఇంటెలిజెన్స్ చీఫ్ బాధ్యత వహించారా? రాజీనామా చేశారా?.
అసలు పౌరుల ప్రాణాలకు బాధ్యత ఎవరిది?. ప్రధానిదా?, హెూం మంత్రిదా?, రక్షణ మంత్రిదా? ఎవరిది??
సెక్యూరిటీ మాట అటుంచి కనీసం ప్రాథమిక చికిత్స అందించే ఏర్పాట్లు కూడా చేయలేకపోయారు?.
ఇది నిఘా సంస్థ వైఫల్యం కాదా?.. అంటూ ప్రియాంక గాంధీ మండిపడ్డారు.
ఆర్మీనో, కేంద్రమో ఈ నిర్ణయం తీసుకోలేదు. అసలు సీజ్ ఫైర్ ప్రకటన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఎలా చేస్తారు?. పాక్ భారత్ కాల్పుల విరమణ ఒప్పందం అసలు ఎలా జరిగింది?. దీనికి ప్రధాని మోదీ సమాధానం చెప్పాల్సిందే అని ప్రియాంక గాంధీ డిమాండ్ చేశారు.
ఇటు రాజ్యసభలోనూ కాంగ్రెస్ సీనియర్ నేత మల్లికార్జున ఖర్గే కేంద్రంపై విరుచుకుపడ్డారు. "పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని ప్రపంచం మొత్తం చూసింది. తమ తండ్రి తమ కళ్ల ముందే చనిపోవడం చిన్న పిల్లలు చూశారు. అసలు పర్యాటక ప్రాంతంలోకి టెస్టులు ఎలా వచ్చారు?. పహల్గాం ఉగ్రదాడి ముమ్మాటికీ భద్రతా వైఫల్యమే. దాడి జరగకుండా కేంద్రం ఎందుకు ఆపలేకపోయింది?. ఇంటెలిజెన్స్ వైఫల్యానికి బాధ్యులెవరు?.
.. పహల్గాం ఘటనలో సంబంధం లేని అంశాలను లేవనెత్తుతున్నారు. పాకిస్తాన్‌కు విపక్షాలు మద్దతు ఇస్తున్నాయని అసత్య ప్రచారాలు చేస్తున్నారు. అసత్య ప్రచారాలతో ప్రజలను ఎక్కువ కాలం మభ్యపెట్టలేరు. కాంగ్రెస్ దేశాన్ని నిర్మించిన పార్టీ. ఆ పార్టీకి చాలా చరిత్ర ఉంది. మేం ఎప్పుడూ పాక్‌కు సపోర్ట్ చేయలేదు. ఆహ్వానించకుండా పాక్‌కు వెళ్లడం సిగ్గుచేటు. మాపై నిందలు వేస్తూ.. పాక్ నేతలను కౌగిలించుకుంటారు. మీరు తప్పు చేసి మాపై అసత్య ప్రచారాలు చేస్తారా?. ఇదేనా మీ దేశ భక్తి.
కాంగ్రెస్‌ను నిందిస్తూ ఎంత కాలం బతుకాలనుకుంటు న్నారు?. దేశ భద్రత కంటే రాజకీయాలే ఎక్కువ అయ్యాయా? పహల్గాం ఘటన తర్వాత జరిగిన ఆల్ పార్టీ మీటింగ్‌లో ప్రధాని ఎందుకు లేరు?. బీహార్ ఎన్నికల ప్రచారంలో ఎలా పాల్గొన్నారు?. ప్రధానికి దేశ భద్రత కంటే ఎన్నికల ర్యాలీలే ఎక్కువయ్యాయా?. దేశ భద్రత కంటే రాజకీయాలే ఎక్కువయ్యాయా?" అని ఖర్గే ధ్వజమెత్తారు.
ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్-భారత్ కాల్పుల విరమణను భారత విదేశాంగ శాఖ మంత్రో, ప్రధానినో, లేకుంటే రక్షణ మంత్రినో ప్రకటించలేదు. ఎక్కడో వాషింగ్టన్ నుంచి ట్రంప్ ప్రకటించారు. కాల్పుల విమరణ తన విజయమేనని ట్రంప్ ఇప్పటిదాకా 29సార్లు ప్రకటించుకున్నారు. ఈ నా ప్రసంగం ముగిసేలోపు ఆయన మరోసారి ప్రకటించుకుంటే 30వ సారి అవుతుంది. అయినా ఆ నిజాన్ని కేంద్రం ఎందుకు ఒప్పుకోవడం లేదు అని ఖర్గే ఎద్దేవా చేశారు.

## బీహార్ ఓటర్ల జాబితా సవరణలో తప్పులు జరిగితే జోక్యం చేసుకుంటాం



కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో బీహార్ ఓటర్ల జాబితా ను సవరిస్తోంది. అయితే ఈ సవరణ పేరుతో భారీగా ఓట్లను తొలగిస్తున్నారని, ఓటు నిలుపుకోవడం కోసం, కొత్తగా ఓటు హక్కు కోసం పౌరులు చూపించాల్సిన డాక్యుమెంట్ల జాబితాలో ఆధార్‌కార్డు, ఓటర్ ఐడీ కార్డులను చేర్చలేదని పలువురు సుప్రీంకోర్టులో పిటిషన్‌లు వేశారు. ఈ పిటిషన్‌లపై సుప్రీంకోర్టు విచారణ జరుపుతోంది.ఓటర్ల జాబితాను స్పెషల్ ఇంటెన్సివ్ రిజవిజన్ పేరుతో సవరించేందుకు కేంద్ర ఎన్నికల సంఘానికి అధికారం ఉన్నదని, ఈసీ చట్ట ప్రకారం పని చేస్తుందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. అయితే ఈ సవరణ లక్ష్యం భారీగా కొత్త ఓటర్లను జాబితాలో చేర్చడమే ఉండాలిగానీ, భారీగా ఓటర్లను జాబితా నుంచి తొలగించడం ఉండకూడదని వ్యాఖ్యానించింది. భారీగా ఓట్లు తొలగింపునకు గురైతే మాత్రం తాము జోక్యం చేసుకుంటామని స్పష్టంచేసింది. బీహార్ ఓటర్ల జాబితా సవరణను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌లపై ఆగస్టు 12, 13 తేదీల్లో విచారిస్తామని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ బాగ్చిలతో కూడిన ధర్మాసనం తెలిపింది. ఆగస్టు 1న ఎన్నికల కమిషన్ సవరించిన ఓటర్ల జాబితాను ప్రచురించనుందని, పాత జాబితాలో ఉన్న అనేక మంది ఓటర్లను ఈ జాబితా నుంచి తొలగించారని, దాంతో వారంతా తమ ఓటు హక్కును కోల్పోనున్నారని పిటిషనర్‌లు సుప్రీంకోర్టుకు తెలియజేశారు. దానిపై కోర్టు స్పందిస్తూ.. సవరించిన ఓటరు జాబితాలో ఏవైనా తప్పులను గుర్తిస్తే ఆధారాలతో సహా తమ దృష్టికి తీసుకురావాలని పిటిషనర్‌లకు సూచించింది. మీరు భయపడుతున్నట్లుగా పెద్ద సంఖ్యలో ఓట్ల తొలగింపు జరిగితే వెంటనే తాము జోక్యం చేసుకుంటామని హామీ ఇచ్చింది. జాబితాలో అవకతవకలు ఉంటే ఆగస్టు 8లోగా పిటిషనర్‌లు తమకు లిఖితపూర్వకంగా తెలియజేయాలని ధర్మాసనం సూచించింది. అదేవిధంగా వెరిఫికేషన్ డాక్యుమెంట్ల లిస్టులో ఆధార్‌కార్డుకు, ఓటర్ ఐడీకి చోటు కల్పించాలని ఈసీని ఆదేశించింది.

## తప్పంతా కేంద్ర ప్రభుత్వానిదే



**న్యూఢిల్లీ:** ఆపరేషన్ సింధూర్ అంశానికి సంబంధించి పార్లమెంట్‌లో వాడివేడి మాటల యుద్ధం జరుగుతోంది. ఆపరేషన్ సింధూర్ చర్చలో భాగంగా మంగళవారం కాంగ్రెస్ అటు రాజ్యసభ, ఇటు లోక్‌సభ వేదికగా ప్రశ్నల వర్షం కురిపిస్తోంది. ఇప్పటికే కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీలు తమ మాటలతో కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడగా, ఏఐసీసీ సీనియర్ నేత రాహుల్ గాంధీ సైతం ఆపరేషన్ సిందూర్‌పై ప్రభుత్వం తీరును తప్పుబట్టారు. లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ.. మన సైనికుల్ని యుద్ధానికి పంపి వారి చేతుల్ని కేంద్ర ప్రభుత్వం కట్టేసిందని మండిపడ్డారు. అందుకే మన యుద్ధ విమానాలు కూలాయన్నారు. రాహుల్ ప్రసంగిస్తూ.. ' భారత్-పాక్‌ల యుద్ధాన్ని ఆపానని ట్రంప్ ఇప్పటికి 29 సార్లు చెప్పారు. ట్రంప్ అబద్ధాలు చెబుతున్నప్పుడు మోదీ తిరిగి ఎందుకు ప్రశ్ని?ంచడం లేదు?, ఇందిరాగాంధీ ప్రదర్శించిన ధైర్య సాహసాల్లో 50 శాతం కూడా మోదీ చూపించలేదు. భారత సైన్యం ఎటువంటి తప్పు చేయలేదు. తప్పంతా కేంద్ర ప్రభుత్వానిదే. పహల్గామ్ సూత్రధారి పాక్ ఆర్మీ చీఫ్ మునీర్. మరి ట్రంప్‌తో కలిసి మునీర్ లంచ్ చేస్తారు. ఆయన్ని ట్రంప్ ఆహ్వానిస్తారు. ట్రంప్-మునీర్‌ల లంచ్ విషయాన్ని మోదీ ఎందకు ఖండించలేదు?, జై శంకర్ విదేశాంగ విధానం ఫెయిల్ అయ్యింది' అని రాహుల్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

## పాక్ అణ్వాయుధ బెదిరింపులకు తలొగ్గం: రాజ్‌నాథ్ సింగ్



న్యూఢిల్లీ: ఆపరేషన్ సింధూర్‌పై ఇవాళ రాజ్యసభలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాకిస్థాన్ చేపడుతున్న అణ్వాయుధ బెదిరింపులకు భారత్ తలవంచదు అని పేర్కొన్నారు. ఎటువంటి యుద్ధ వ్యూహాలనైనా తిప్పికొడుతుందన్నారు. ఉగ్రవాదానికి భారత్ వ్యతిరేకమన్న ఉద్దేశాన్ని చాటేందుకు ఆపరేషన్ సింధూర్ సంకేతంగా నిలుస్తుందని, కానీ గత ప్రభుత్వాలు దశాబ్ధాల క్రితమే ఇలాంటి చర్యలను చేయాల్సి ఉండే అని అన్నారు. ఒకవేళ పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని రూపుమాపాలనుకుంటే, ఆ దేశానికి సహకారం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. భారత్, పాకిస్థాన్ దేశాలు ఒకేసారి స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటాయని, కానీ పాకిస్థాన్‌ను ఉగ్రవాద కేంద్రంగా భావిస్తున్నారని, ఇండియాను మాత్రం ప్రజాస్వామ్యానికి తల్లిగా భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఉగ్రవాదం నుంచి ఎటువంటి విప్లవం పుట్టదు అని, దాని వల్ల కేవలం విధ్వంసం, ద్వేషమే మిగులుతుందన్నారు. ఉగ్రవాదులేమీ ఫ్రీడం ఫైటర్లు కాదన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ ఎన్ని యుద్ధ విమానాలను కోల్పోయిదన్న విషయాన్ని విపక్షాలు ఎందుకు అడగడం లేదన్నారు. కానీ భారతీయ యుద్ధ విమానాల గురించి మాత్రమే ప్రశ్న వేస్తోందని విమర్శించారు. ఏదో ఒక రోజు పీవోకే ప్రజలు ఇండియాతో కలుస్తారని, భారతీయులమని చెప్పుకునేందుకు వాళ్లు గర్వపడుతారని రాజ్‌నాథ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు కేవలం కామా మాత్రమే పెట్టామని, ఫుల్ స్టాప్ పెట్టలేదన్నారు. కాల్పుల విరమణకు ఎందుకు అంగీకరించారని వస్తున్న ఆరోపణలపై స్పందిస్తూ.. ఆపరేషన్ సింధూర్ లక్ష్యం కేవలం పాకిస్థాన్‌ను శిక్షించడమే అని, కానీ ఆ దేశంపై యుద్ధం చేయడం తమ ఉద్దేశం కాదన్నారు. పాకిస్థాన్‌లో ఉన్న 9 ఉగ్ర స్థావరాలపై ఇండియా దాడి చేసిందని, ఆ దాడిలో ఒక్క పాకిస్థానీ పౌరుడు కూడా మరణించలేదని మంత్రి రాజ్‌నాథ్ పేర్కొన్నారు. మరో వైపు లోక్‌సభలో హెూంశాఖ మంత్రి అమిత్ షా చేసిన ప్రసంగంపై ప్రధాని మోదీ తన ఎక్స్ అకౌంట్లో ట్వీట్ చేశారు. ఆపరేషన్ సింధూర్, ఆపరేషన్ మహాదవ్‌పై ఆ ప్రసంగంలో పూర్తి వివరాలు ఉన్నట్లు పేర్కొన్నారు.


# అవకాశాల గని ఏపీ మీకిదే ఆహ్వానం

-మొదటిపేజీ తరువాయి

వోల్ట్ లాంటి సింగపూర్ కంపెనీలు ఇప్పటికే ఏపీలో పెట్టుబడులు, కార్యకలాపాల విస్తరణకు ఆ సంస్థలు ఎదురు చూస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే పోర్టులు, గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ టెక్నాలజీ, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో పెట్టుబడులతో పాటు భాగస్వామ్యాలకు ఉన్న అవకాశాలపై సీఎం చంద్రబాబుతో చర్చించినట్టు సింగపూర్ మంత్రి టాన్ సీ లెంగ్ స్పష్టం చేశారు. మరోవైపు 2014–2019లో చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధికి నాటి ప్రభుత్వంతో కలిసి పని చేశామని మాస్టర్ ప్లాన్ రూపకల్పన, నిర్మాణ సహకారాన్ని అందించినట్టు తన ట్వీట్ లో పేర్కొన్నారు. అమరావతిలో స్టార్టప్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు సింగపూర్ కంపెనీలు స్విస్ ఛాలెంజ్ విధానంలో టెండర్ కూడా దక్కించుకున్నాయని గుర్తు చేశారు. అయితే 2019లో ప్రభుత్వం మారిన తర్వాత ఈ సహకారం ఆగిపోయిందని అన్నారు. సింగపూర్ కన్సార్టియం కూడా అమరావతి ప్రాజెక్టు నుంచి బయటకు వచ్చేసిందని టాన్ సీ లెంగ్ తన ట్వీట్ లో పేర్కొన్నారు. మళ్లీ ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమై ఏపీ అభివృద్ధిపై చర్చించినట్టు ఆయన వెల్లడించారు. సీడ్ క్యాపిటల్ విషయంలో సింగపూర్ కన్సార్టియం పని చేయకున్నా.. ఏపీలో పట్టణాభివృద్ధి సహా వివిధ రంగాల్లో సాంకేతిక సహకారం అందించటంతో పాటు ప్రపంచబ్యాంకు లాంటి భాగస్వాములతో కలిసి ఏపీ అభివృద్ధి ప్రణాళికల్లో కలిసి పని చేస్తామని టాన్ సీ లెంగ్ స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రుల బృందం సింగపూర్ పర్యటన ఫలప్రదం కావాలని కోరుకుంటున్నట్టు సింగపూర్ మంత్రి ట్వీట్ లో పేర్కొన్నారు.

**ఏపీ అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యం విలువైంది**

వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల్లో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు సిద్ధమన్న సింగపూర్ మంత్రి టాన్సీ లెంగ్ ప్రకటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు ధన్యవాదాలు తెలియచేశారు. ఏపీ ప్రజల తరపున సింగపూర్ ప్రభుత్వానికి,



ఆ దేశ మంత్రి టాన్ సీ లెంగ్ కు ఎక్స్ వేదికగా సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ఏపీ సుస్థిరాభివృద్ధి కోసం ఏపీ ప్రభుత్వంతో భాగస్వామిగా ఉండడానికి సింగపూర్ ప్రభుత్వం ముందుకు రావడం సంతోషదాయకమని అన్నారు. వివిధ రంగాల్లో ఏపీ–సింగపూర్ కలిసి పని చేయడానికి టాన్ సీ లెంగ్ తో జరిపిన చర్చలు బాటలు వేశాయని సీఎం పేర్కొన్నారు. వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, ఉత్పాదక రంగం, రెన్యూవబుల్ ఎనర్జీ, పోర్టులు, డిజిటల్, ఇన్నోవేషన్, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో కలిసి పని చేసేందుకు ఈ చర్చలు దోహద పడతాయన్నారు. 90వ దశకం నుంచి సింగపూర్ ప్రభుత్వంతో తనకు సత్సంబంధాలు ఉన్నాయని తెలిపారు. ఏపీ అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యం చాలా విలువైనదని సీఎం తన ట్వీట్ లో పేర్కొన్నారు. ఏపీ అభివృద్ధి ప్రయాణంలో.. ఆధునిక మౌలిక వసతుల కల్పనలో సింగపూర్ ప్రభుత్వం నుంచి సహకారం ఆశిస్తున్నామని స్పష్టం చేశారు. కొన్ని పరిణామాల వల్ల సింగపూర్ భాగస్వామ్యంతో కలిసి చేస్తున్న ప్రయాణంలో ఇబ్బందులు ఎదురయ్యాయని సీఎం అన్నారు. ఏపీలో అద్భుతమైన ప్రజా తీర్పుతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి సంకల్పం తీసుకున్నామన్నారు. స్వర్ణాంధ్ర–2047 సాధన దిశగా అడుగులు వేస్తున్నామని సీఎం వివరించారు. వివిధ రంగాల్లో సింగపూర్ దేశ విధానాలు ఎప్పుడూ స్ఫూర్తినిస్తూనే ఉంటాయని అన్నారు. పట్టణ, గ్రామీణాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం వేసుకున్న ప్రణాళికలకు సింగపూర్ తోడైతే ప్రజల ఆశలను నెరవేర్చగలమని సీఎం తన ట్వీట్ లో ఆకాంక్షించారు. పరస్పరం గౌరవించుకుంటూ వివిధ రంగాల్లో అభివృద్ధికి సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పని చేద్దామని సీఎం పేర్కొన్నారు.

# 21 మందికి స్ట్రెయిట్ వార్నింగ్

-మొదటిపేజీ తరువాయి

ఎమ్మెల్యేల అనుకూలతలు, ప్రతికూలతలను బేరీజు వేస్తూ..పనితీరులో ఎలాంటి మార్పులు చేసుకోవాలో సలహాలు, సూచనలు ఇస్తున్నారట.నియోజకవర్గాల వారీగా ప్రజలు, కార్యకర్తల అభిప్రాయాలపై సర్వే రిపోర్ట్ తెప్పించుకున్నారట. ఇప్పటివరకు 21 నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో సమావేశాలు పూర్తయ్యాయి. రోజుకు ఇద్దరు లేదా ముగ్గురు ఎమ్మెల్యేలతో మాట్లాడుతున్నారు. ఒక్కో ఎమ్మెల్యేలతో దాదాపు 45 నిమిషాల పాటు సమావేశమవుతు న్నారు. ఎమ్మెల్యేలు పనితీరు ఇంకా మెరుగుపరచుకోవాలని సూచిస్తున్నారు. ముందుగా కాస్త వెనుకబడ్డారనుకున్న ఎమ్మెల్యేలను పిలిచి మాట్లాడుతున్నారని అంటున్నారు.బాగా పని చేస్తున్న వారిని అభినందిస్తుండటంతో పాటు..లోపాలున్న చోట మొహమాటం లేకుండా సరిదిద్దుకోవాలని చెబుతున్నారు చంద్రబాబు. కొన్ని నియోజకవర్గాల్లో అవినీతి ఆరోపణలు, పార్టీ కార్యకర్తలతో సఖ్యత లేని చోట అంతా సరి చేసుకోవాలని సూచిస్తున్నారు. కాంట్రవర్సీకి కేరాఫ్‌గా ఉంటున్న కొందరు ఎమ్మెల్యేలకు క్లాస్ తీసుకున్నట్లు తెలుస్తోంది. పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని తేల్చి చెబుతున్నారు. కొందరు ఎమ్మెల్యేలు తమ ప్రోగ్రెస్ రిపోర్ట్‌ను మీడియాకు కూడా వివరిస్తున్నారు.పలువురు ఎమ్మెల్యేలకు 60 నుంచి 65 శాతం మేరకే ప్రజా సంతృప్తి ఉన్నట్లుగా రిపోర్ట్ అందడంతో వారికి స్పెషల్‌గా క్లాస్ తీసుకుంటున్నారట. ముఖ్యంగా కొత్త ఎమ్మెల్యేలకు, ఫస్ట్ టైమ్ గెలిచిన వారికి పదే పదే హితబోధ చేస్తున్నారు చంద్రబాబు. వన్ టైమ్ ఎమ్మెల్యేలుగా మిగలొద్దని చెబుతూ వస్తున్నారు. ప్రజలు, కార్యకర్తలతో మమేకం కావాలని పదేపదే చెబుతున్న చంద్రబాబు ఇప్పుడు మరోసారి క్లాస్ తీసుకుంటూ దిశానిర్దేశం చేస్తున్నారు. పనితీరులో మార్పు రావాలని, లేకపోతే అవసరమైన మార్పులు, చేర్పులు తప్పవని సీరియస్ వార్నింగ్సే ఇస్తున్నారట.ఇదే సమయంలో శాసనసభ్యులపై వస్తున్న ఆరోపణలకు సంబంధించిన వివరాలను కూడా వారి ముందు పెట్టి వివరణ తీసుకుంటున్నారట. అనవసర విషయాల జోలికి వెళ్లొద్దని, అడ్డగోలుగా బిహేవ్ చేస్తే ఎవరి విషయంలోనైనా వెనుకాడేది లేదని తేల్చి చెబుతున్నారు. గాడి తప్పినా..పార్టీ లైను క్రాస్ చేసినా యాక్షన్ తప్పదని ఎవరికీ మినహాయింపు లేదని స్పష్టం చేస్తున్నట్లు తెలుస్తోంది.త్వరలో మరికొందరి ఎమ్మెల్యేలతో వన్ టు వన్ భేటీ కానున్నారు. సింగపూర్ పర్యటన తర్వాత మిగిలిన ఎమ్మెల్యేలతో కూడా సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్నా రు. అయితే ప్రభుత్వం ఎన్ని పథకాలు ఇస్తున్నా..సర్కార్ నడుపుతున్న పెద్దలుగా ఎంత బాగా పనిచేస్తున్నా..ఎమ్మెల్యేల పనితీరు చాలా కీలకమని భావిస్తున్నారట చంద్రబాబు. లోకల్‌గా ఎమ్మెల్యేకు మంచి పేరు లేకపోయినా..ఆయన పబ్లిక్‌లో ఉండకపోయినా..క్యాడర్ సమస్యలు పరిష్కరించక పోయినా.. తేడా కొట్టొచ్చని అంచనా వేస్తున్నారట. అందుకే ముందుగానే అలర్ట్ అయి ఎమ్మెల్యేలను సెట్‌రైట్ చేసే పనిలో పడ్డారట చంద్రబాబుఇప్పుడు కూడా ఎంత అలర్ట్ చేయాలో అంత అలర్ట్ చేస్తున్నామ్. ఏం సహకారం కావాలో చెప్పండి చేస్తామంటున్నామ్. అయినా కూడా నియోజకవర్గాన్ని పట్టించుకోకుండా తిరుగుతామంటే ఇక మీ ఇష్టం. మంచి మార్కులు రాకపోతే టికెట్ కట్ చేయడానికి కూడా వెనకాడబోనని..ఇదే ఫైనల్ వార్నింగ్ చెప్తున్నారట. ఇప్పటికీ మించిపోయిందేమి లేదంటున్న బాబు..పద్దతి మార్చుకుని బాగా పనిచేయండి..మంచి ఫ్యూచర్ ఉంటదని భరోసా ఇస్తున్నారట. బాబు హితబోధతో అయినా ఎమ్మెల్యేల తీరులో మార్పు వస్తుందా లేదా అనేది చూడాలి.

# ఆగస్టు 25 నుంచి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**అమరావతి:** రాష్ట్రంలో పేద కుటుంబాలకు ఆగస్టు 25 నుంచి 31వ తేదీ వరకు క్యూఆర్ కోడ్‌తో ఉన్న స్మార్ట్ రేషన్ కార్డులు అందించనున్నట్లు పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని.. జిల్లా, నియోజకవర్గ స్థాయిలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు పంపిణీ చేస్తారని వివరించారు. వెలగపూడి సచివాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 'కార్డులపై సీఎం సహా ఎవరి ఫొటోలూ ఉండవు. కుటుంబ సభ్యుల పేర్లు, ఫొటోలు మాత్రమే ఉంటాయి' అని వివరించారు. 'కొత్త రేషన్ కార్డులు, మార్పులు, చేర్పులు, తొలగింపులు కోరుతూ 16,08,612 దరఖాస్తులు అందగా.. 15,32,758 పరిష్కరించాం. 9,87,644 కుటుంబాలకు కొత్తగా రేషన్ కార్డులిస్తున్నాం. దీంతో రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుల సంఖ్య 1,45,97,486కు చేరుతుంది. కార్డుల్లో సభ్యులు 4,29,79,897 మంది ఉన్నారు. కొత్త కార్డులకూ ఆగస్టు నుంచి రేషన్ ఇస్తాం' అని చెప్పారు.

**లబ్ధిదారుల ఖాతాల్లోకే 'దీపం' సొమ్ము**



'దీపం పథకం కింద ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీలో భాగంగా తొలి విడతలో రూ.764 కోట్ల రాయితీతో 97.59 కుటుంబాలకు ఉచిత సిలిండర్ ఇచ్చాం. రెండో సిలిండర్‌ను ఇప్పటి వరకు 93.46 లక్షల మంది తీసుకున్నారు. వీరికి రాయితీగా రూ.747 కోట్లు జమ చేశాం. ఇంకా గ్యాస్ కంపెనీల వద్ద రూ.35 కోట్లు ఉన్నాయి. 86 వేల మంది లబ్ధిదారులకు సంబంధించి బ్యాంకు ఖాతాలు సరిగా లేకపోవడంతో సొమ్ము జమ కాలేదు. సచివాలయ సిబ్బంది ద్వారా వారికి అవగాహన కల్పిస్తాం' అని మంత్రి మనోహర్ తెలిపారు. 'డిజిటల్ వాలెట్ ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా సిలిండర్ రాయితీ సొమ్మును జమ చేసే ప్రక్రియను పంజాబ్ నేషనల్ బ్యాంక్ సహకారంతో కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టాం. 4,281 మంది లబ్ధిదారులను ఎంపిక చేయగా.. 2,580 మంది యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు. 1,184 మంది ఉపయోగించుకున్నారు. వాలెట్‌లో జమ చేసిన సొమ్మును సిలిండర్ కొనుగోలుకు తప్పితే.. ఇతర అవసరాలకు వాడుకోలేరు. మూడో సిలిండర్ పంపిణీ సందర్భంగా పూర్తిస్థాయిలో పరిశీలిస్తాం. నాలుగో సిలిండర్ ఇచ్చే నాటికి.. అందరికీ అమల్లోకి తెస్తాం' అని వివరించారు.

**పవన్ కల్యాణ్ సినిమా ప్రమోట్ చేయడం మా బాధ్యత**

'పవన్ కల్యాణ్ మా పార్టీ అధ్యక్షుడు. ఆయన నటించిన హరిహర వీరమల్లు సినిమాను ప్రమోట్ చేయడం మా బాధ్యత. అది చారిత్రక ఫిక్షన్ సినిమా. అందరూ చూడాల్సిన అవసరం ఉంది. అందులో తప్పేంటి' అని మంత్రి మనోహర్ విలేకరులు అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

# దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**ఎస్ వి యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లను కలిసిన బహుజన ఐక్యవేదిక నాయకులు**

**స్వర్ణసాగరం తిరుపతి**

తిరుపతి జిల్లా మాల గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు రాష్ట్ర సెక్రటరీ అయినటువంటి ఎంట్రా పాటి శ్రీనివాస్‌రావ్ మీద ఎస్వీ యూనివర్సిటీలో జరిగినటు వంటి దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తిరుపతి జిల్లా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు మీజూరుమాధవ్ మరియు మాల మహానాడు వల్లూరు శ్యామ్ అన్నారు. రుయాహాస్పిటల్‌లో ఉన్నటువంటి శ్రీనివాసరావుని దళిత సంఘ నాయకులు పరామర్శించడం జరిగింది, అనంతరం ఎస్వీ యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ అయినటువంటి అప్పా రావుని కలిసి జరిగిన పరిణామాలు మీద బాధితులకి తగున్యాయం చేయాలని ఇలాంటి పరిణామాలు మరల పునరావృతం కాకూ డదని కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో నాయకులు పాల మల్లికార్జున రావు, పనబాక హేమంత్, పెళ్లకూరి చిట్టిబాబు, కింటాడా గురుమూర్తి, వేనాడు చంగ య్య, నిమ్మల సుధీర్, దార్ల ఏడుకొండలు, ఏలూరుదేశయ్య, గాయం ప్రసాద్, నెల్లిపూడి చెంగయ్య పాల్గొన్నారు



## పార్టీ తరపున త్వరలో యాప్ విడుదల చేయబోతున్నాం

**తాడేపల్లి:** వైఎస్సార్‌సీపీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సమావేశం వేదికగా ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంచలన ప్రకటన చేశారు. కూటమి ప్రభుత్వ వేధింపుల నమోదు కోసం త్వరలో ఓ అప్లికేషన్(యాప్) తీసుకురాబోతున్నట్లు వెల్లడించారు. సోమవారం వైఎస్సార్‌సీపీ పీఏసీలో ఆయన మాట్లాడుతూ.. "పార్టీ తరపున త్వరలో యాప్ విడుదల చేయబోతున్నాం. ప్రభుత్వ వేధింపులు జరిగినా, అన్యాయం జరిగినా.. వెంటనే యాప్‌లో నమోదు చేయొచ్చు. ఫలానా వ్యక్తి లేదంటే ఫలానా అధికారి అన్యాయంగా ఇబ్బంది పెడితే ఆ వివరాలు ఎంట్రీ చేయాలి. దానికి తగిన ఆధారాలను కూడా జత చేయొచ్చు(అప్‌లోడ్). అటుపై.. ఆ ఫిర్యాదు ఆటోమేటిక్‌గా వైఎస్సార్‌సీపీ డిజిటల్ సర్వర్లోకి వచ్చేస్తుంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ ఫిర్యాదులపై కచ్చితంగా పరిశీలన ఉంటుంది. బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం జరిగేలా చూస్తాం అని హామీ ఇచ్చారాయన. చంద్రబాబు ఏదైతే విత్తారో.. అదే చెట్టవుతుంది. అన్యాయానికి గురైన వారు ఎవరైనా సరే ఈ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చని.. తప్పు చేసిన వారందరికీ సినిమా చూపించడం ఖాయం అని జగన్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

## పవన్ కల్యాణ్ న్యూ ప్లాన్

-మొదటిపేజీ తరువాయి

ఎటువైపు వెళ్తున్నాయనేది పరిశీలించడానికి డ్రోన్ టెక్నాలజీ వినియోగిస్తున్న క్రమంలో... అవి వెళ్లే అవకాశం ఉన్న మార్గాల్లోని గ్రామాలవారిని అప్రమత్తం చేయడంలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. గ్రామాలవారీగా వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి వాటికి ఎప్పటికప్పుడు ముందస్తు హెచ్చరికలు పంపించాలని దిశానిర్దేశం చేశారు. ఏనుగుల కదలికలు, హెచ్చరిక సందేశాలు పంపించడాన్ని డీఎఫ్ఓ. కార్యాలయాలు, పీసీసీఎఫ్. కార్యాలయం పర్యవేక్షించాలని ఆదేశించారు. వీటితోపాటు ఏనుగుల గుంపు పొలాల మీదకి రాకుండా, అటవీ ప్రాంతంలోకి పంపించే చర్యలను పకడ్బందీగా చేపట్టాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.

## ఆగస్టు 8 నాటికి.. హైకోర్టు, అసెంబ్లీ కాన్సెప్ట్ డిజైన్లు

-మొదటిపేజీ తరువాయి

మూడేళ్లలో వీటిని పూర్తి చేయాలనే లక్ష్యంతో అడుగులు వేయనున్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని..: ఇటీవలి వర్క్‌షాప్‌లో హైకోర్టు, అసెంబ్లీ భవనాలకు సంబంధించి సవివర నమూనాల కోసం కసరత్తు జరిగింది. బేస్‌మెంట్, గ్రౌండ్ ఫ్లోర్, ఏడు అంతస్తులతో నిర్మించనున్న హైకోర్టులో కోర్టు హాళ్లు, న్యాయమూర్తుల ఛాంబర్లు, జీపీల ఛాంబర్లు, వెయిటింగ్ హాళ్లు, మ్యూజియం, తదితర వాటికి సంబంధించి తయారు చేసిన నమూనాలపై హైకోర్టు రిజిస్ట్రార్‌తో సీఆర్డీఏ అధికారులు పలు దఫాలు సంప్రదింపులు జరిపారు. 103.76 ఎకరాల విస్తీర్ణంలో నిర్మితమవుతున్న అసెంబ్లీ భవనంలో స్పైక్ నమూనా, పార్కింగ్, గ్యాలరీలు, లిఫ్టుల నిర్మాణం ఎలా ఉండాలన్న దానిపై గుత్తేదారు సంస్థలకు చెందిన స్ట్రక్చరల్ ఇంజినీర్లు, ఆర్కిటెక్ట్‌లతో ఫోస్టర్స్ సంస్థ చర్చించి, తుది రూపు ఇచ్చింది. అన్ని భవనాలకు సహజసిద్ధమైన వెలుతురు వచ్చేలా ఆకృతులు రూపొందిస్తున్నారు. భారత్‌లో సంస్థ భాగస్వాములైన జెనిసిస్, హఫీజ్ కాంట్రాక్టర్‌లతో సుదీర్ఘంగా చర్చలు సాగాయి.

**ఆర్ఎఫ్‌పీ పిలిచిన సీఆర్డీఏ**

1,575 ఎకరాల్లో విస్తరించిన అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ (ఏజీసీ)లో శాసనసభ, సచివాలయం, హైకోర్టు, రాజ్‌భవన్, ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, న్యాయమూర్తులు, అఖిల భారత సర్వీసు అధికారులు, ప్రభుత్వ ఉద్యోగుల నివాస సముదాయాలు రానున్నాయి. ఏజీసీ మధ్యలో ఉద్యానాలు, కాలువలతో సుందరంగా కనిపించేలా నమూనాలు సిద్ధమవుతున్నాయి. ఏజీసీకి ఫోస్టర్స్ సంస్థ ప్రాథమికంగా నమూనా రూపొందించింది. కేవలం నీరు, పచ్చదనమే కనిపించేలా నీలి, హరిత (బ్లూ–గ్రీన్) కాన్సెప్ట్‌ను మరింత సూక్ష్మంగా రూపొందించేందుకు ల్యాండ్‌స్కేప్ ఆర్కిటెక్ట్ ఎంపిక కోసం సీఆర్డీఏ ఆర్ఎఫ్‌పీ (రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్) పిలిచింది. ఆగస్టు 13వ తేదీ మధ్యాహ్నం 2 గంటల వరకు టెండర్ల దాఖలుకు అవకాశమిచ్చారు. అదే రోజు సాయంత్రం 4 గంటలకు సాంకేతిక బిడ్లు తెరవనున్నారు. దాదాపు 7 కి.మీ. పొడవు, కి.మీ. వెడల్పుతో కృష్ణా నది నుంచి శాఖమూరు రిజర్వాయర్ వరకు కాలువ తవ్వనున్నారు. ఇది ఏజీసీ మధ్య నుంచి వెళ్తుంది. ఇందులో పడవలు కూడా వెళ్లేలా, కాలువ దాటేందుకు కాలిబాట వంతెనలతో డిజైన్ చేయనున్నారు. దీనికి రెండు వైపులా పార్కులు అభివృద్ధి చేయనున్నారు. పశ్చిమ వైపున్న మార్గానికి వెస్ట్ పార్క్ రోడ్డు, తూర్పున ఉన్న రహదారికి ఈస్ట్ పార్క్ రోడ్డుగా పేర్లు నిర్ణయించారు.

## తల్లినీ చెల్లినీ కోర్టుకు లాగడం.. వారి ఆస్తులు కొట్టేయడం జగన్ విజయమా?

అమరావతి: సరస్వతి పవర్ షేర్ల వివాదంలో వైకాపా అధ్యక్షుడు జగన్ వ్యవహరిస్తున్న తీరు ఆయన డబ్బుపిచ్చికి, దుర్బుద్ధికి, విపరీత మనస్తత్వానికి నిదర్శనమని హోంమంత్రి వంగలపూడి అనిత దుయ్యబట్టారు. 'ఎక్కడైనా తండ్రి చనిపోతే.. తల్లి, చెల్లి బాధ్యతల్ని కుమారుడు తీసుకుని, వారి బాగోగులు చూస్తారు. ఆస్తిలో వాటా ఇవ్వకుండా తల్లిని, చెల్లిని జగన్ కోర్టుకు లాగారు. నైతిక విలువల్లేని ఆయన.. ప్రజాజీవితంలో ఉండేందుకు ఏ విధంగా అర్హుడు? తండ్రి పంచిన ఆస్తిని చెల్లికి దక్కకుండా అడ్డుపడటం.. తల్లి, చెల్లిపై ఎన్‌సీఎల్‌టీలో కేసు వేయడం, అక్కడేదో గొప్ప విజయం సాధించినట్లు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు' అని అనిత మంగళవారం ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు.

**తల్లి షేర్లు కొట్టేసేందుకు కుట్ర**

'రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్నప్పుడే సరస్వతి పవర్‌లో విజయమ్మ షేర్ హోల్డర్. అప్పట్లోనే పల్నాడు జిల్లాలో భూములు కేటాయించారు. జగన్ ప్రభుత్వం ఏర్పడ్డాక లీజు గడువు పొడిగించుకోవడంతో పాటు, కృష్ణా నుంచి నీటి సరఫరాకు ఉత్తర్వులిచ్చారు. 2019 ఎన్నికలకు ముందు వికాట్ అనే సంస్థ భారతి సిమెంట్‌లో 51 శాతం షేర్లు రూ.5 వేల కోట్లతో కొనుగోలు చేసింది. మిగతా 49 శాతం షేర్లలో జగన్‌కు, షర్మిలకు సమాన వాటా ఉన్నప్పటికీ... ఆమెకు ఇవ్వకుండా అడ్డుకున్నారు. ఆస్తుల పంపకం సమయంలో సరస్వతి పవర్‌లో విజయమ్మకు 100 శాతం వాటా ఇచ్చి, దానికి బదులు బెంగళూరులోని ఆస్తుల్ని జగన్ చేజిక్కించుకున్నారు. ఇప్పుడు షేర్లు మొత్తం తనకే కావాలంటూ కుటుంబసభ్యుల్నీ రోడ్డుపైకి లాగారు' అని అనిత దుయ్యబట్టారు. 'సరస్వతి పవర్‌లో జగన్‌కు చెందిన 74,26,294 షేర్లు, ఆయన భార్య భారతికి ఉన్న 40,50,000 షేర్లను అన్ కండిషనల్ గిఫ్ట్ డీడ్ రూపంలో 2021 జులై 26న విజయమ్మకు బదిలీ చేశారు. క్లాసిక్ రియాలిటీలో 12 లక్షల షేర్లను ఒక్కోటీ రూ.27 చొప్పున రూ.40 కోట్లకు పైగా వెచ్చించి విజయమ్మ కొనుగోలు చేశారు. ధనదాహంతో వాటినీ దక్కించుకునేందుకు జగన్‌రెడ్డి నీచమైన చర్యలకు పాల్పడ్డారు' అని అనిత పేర్కొన్నారు. తల్లి షేర్ సర్టిఫికెట్లను ఆమెకు తెలియకుండా జగన్ తీసేసుకోవడమే కాకుండా, తాను గిఫ్ట్ డీడ్ మాత్రమే రాశానని, షేర్లు బదిలీ చేయలేదని వాదనకు దిగారని, షేర్లు ఇవ్వబోనంటూ తల్లినే బెదిరించారని అనిత విమర్శించారు. 'జగన్ తీరుతో విజయమ్మ... సరస్వతి పవర్ కంపెనీ బోర్డును ఆశ్రయించారు. తాను మొదటి నుంచీ వాటాదారునని, తనకు గిఫ్ట్‌డీడ్ చేశారని, తన దగ్గరున్న పత్రాలు కనిపించకుండా పోయాయని ఆమె బోర్డుకు తెలిపారు. 2024 జులై 2న జరిగిన బోర్డు సమావేశంలో... విజయమ్మకే ఆ షేర్లు చెందుతాయని నిర్ధరించారు. దీనిపై 2024 సెప్టెంబరు 3న ఎన్‌సీఎల్‌టీలో జగన్ కేసు వేశారు. గిఫ్ట్ డీడ్‌లో సాక్షి సంతకం చేసిన షర్మిలను పార్టీని చేశారు' అని అనిత పేర్కొన్నారు. 'ఎన్‌సీఎల్‌టీలో జగన్ తరఫున వాళ్ల పార్టీ ఎంపీ నిరంజన్‌రెడ్డి వాదించారు. షేర్లు జగన్‌కే చెందుతాయని ఎన్‌సీఎల్‌టీ తీర్పు చెప్పింది. దీన్నేదో ఘన విజయంగా జగన్ ప్రచారం చేసుకుంటున్నారు. జగన్ తీరు సిగ్గుచేటు' అని అనిత దుయ్యబట్టారు.

## కేబినెట్ షఫ్లింగ్ పై ఆశలు రెడ్డమ్మకు అవకాశం...

**కడప :** కూటమి ప్రభుత్వంలో మంత్రివర్గ విస్తరణ. ఇప్పుడు అందరి నోటా వినిపిస్తున్న మాట. క్యాబినెట్ షఫ్లింగ్ ఎప్పుడో..ఎంతమందిని తప్పించి..మరెంతమంది కొత్తవారిని తీసుకుంటారో తెలియదు కానీ..మంత్రివర్గ విస్తరణ జరిగితే తమకు బెర్త్ పక్కా అంటూ ఊహల్లో తెలియాడుతున్నారు ఆశావహులు. ఉమ్మడి కడప జిల్లా నుంచి ఇద్దరి పేర్లు క్యాబినెట్ రేసులో సౌండ్ రీసౌండ్ చేస్తున్నాయ్.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# జిల్లా డ్వాక్రా సంఘాలు

# రాష్ట్రాని కె ఆదర్శం కావాలి :చిత్తూరు డిఆర్డిఏ పిడి శ్రీదేవి

**చిత్తూరు, స్వర్ణ సాగరం, జూలై 29**



చిత్తూరు జిల్లా డ్వాక్రా సంఘాలు రాష్ట్రానికే ఆదర్శం కావాలని చిత్తూరు డిఆర్డిఏ పిడి శ్రీదేవి పిలుపునిచ్చారు. మంగళవారం చిత్తూరులో ని జిల్లా సమాఖ్య సమావేశ మందిరంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ప్రమీల అధ్యక్షతన జిల్లా సమాఖ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ జిల్లా స్వయం సహాయక సంఘాల సభ్యులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వాలంబన సాధించే దిశగా జిల్లా సమాఖ్య ప్రతినిధులు కృషి చేయాలన్నారు. ఈజీ మార్ట్ ల నిర్వహణలో జిల్లా రాష్ట్రానికే ఆదర్శ నిలిచిందని ఇదే తరహాలో అన్ని పథకాలను సంఘ సభ్యులు సద్వినియోగం చేసుకొని జిల్లాను రాష్ట్రస్థాయిలో అగ్రగామగా నిలపాలన్నారు. ముఖ్యంగా రుణాల రికవరీ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వెదురు, మునగ సాగుకు ప్రత్యేక రాయితీ సదుపాయం ఉందని ఈ అవకాశాన్ని సంఘ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా మునగ పంట ఉత్పత్తుల కోసం ప్రత్యేక యూనిట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని , తద్వారా సంఘ సభ్యులు మునగ ఆకు తదితర ఉత్పత్తులను యూనిట్ వద్దకు సకాలంలో తీసుకొస్తే దానికి అనుగుణంగా ధరలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. మహిళా సంఘాలకు డ్రోన్ కూడా రాయితీతో అందించడం జరుగుతుందని జిల్లాకు ఎనిమిది యూనిట్లు మంజూరైనట్లు తెలిపారు. చదువుకొని సాంకేతిక పరిజ్ఞానం పై అవగాహన ఉన్న సంఘ సభ్యులకు వీటిని సబ్సిడీతో అందించడం జరుగుతుందన్నారు. అరకు కాఫీ యూనిట్లు, కిచెన్ గార్డెన్ లు, కోళ్ల పెంపకం వంటియూనిట్లకు కూడా రుణాలు మంజూరు చేయడం జరుగుతుంది చెప్పారు. ముఖ్యంగా పీఎం సూర్య ఘర్ పథకం పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టి గ్రామీణ మహిళలు ఈ పథకాన్ని వినియోగించుకునే విధంగా కృషి చేయాలి అన్నారు. నెక్ వారి ఆర్థిక సాయంతో పేద మహిళలు రోడ్డు పక్కన చిన్న పాటి హెూటల్ నిర్వహణ కోసం ఎగ్ మార్ట్ లు జిల్లాకు 40 కేటాయించారని ప్రస్తుతానికి 10 యూనిట్లు జిల్లాకు వచ్చినట్లు చెప్పారు. ఈయూనిట్లను అత్యంత పేదరికం లో ఉన్నవారికి ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని వివరించారు. ముఖ్యంగా డ్వాక్రా సంఘ సభ్యులు పరిస్థితులకు అనుగుణంగా కొత్త తరహా వ్యాపార కార్యక్రమాలను ఎంచుకొని నిర్వహించాలని అప్పుడే కొంతవరకు ఆర్థికంగా బొలోపేతం అయ్యే అవకాశం ఉందన్నారు. ఈ విషయాలన్నీ మండల సమాఖ్యలో చర్చించి సంఘ సభ్యులను చైతన్య పరచాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ప్రతి పథకంపై మండల సమాఖ్యలో చర్చ జరగాలన్నారు. అప్పుడే మంచి ఫలితాలను సాధించే అవకాశం ఉంటుందన్నారు. ఈ దిశగా జిల్లా సమాఖ్య ప్రతినిధులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎంలు రవికుమార్, సునీతా లక్ష్మి, ఏపీఎంలు సుబ్బారెడ్డి, మధు, జిల్లా సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# నెల్లూరు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో

# కొత్తపాళెంలో సుపరిపాలనలో తొలి అడుగు







## ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ కు బ్రహ్మోరథం పట్టిన మోహన్ రెడ్డి

**కోట స్వర్ణసాగరం జులై 29**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా సుపరిపాలనలో తొలి అడుగు ద్వార ఎంపీలు,ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలను వివరించి కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించాలని ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో మంగళవారం కోట మండలంలోని నెల్లూరుపల్లి కొత్తపాలెం గ్రామంలో టీడీపీ నేత నెల్లూరు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా గూడూరు నియోజవర్గ శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునిల్ కుమార్ పాల్గొన్నారు.ఎమ్మెల్యే రాకను పురస్కరించుకొని నెల్లూరు మోహన్ రెడ్డి,ఆయన అభిమానులు భారీ ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి తపేట్లు,జంజీర్లతో బాణా సంచా కాల్చుతూ ఎమ్మెల్యే పై పూల వర్షం కురిపిస్తూ గజామాలలతో ఘనంగా స్వాగతం పలికారు.నెల్లూరుపల్లి గ్రామ పంచాయతీ ఎస్టీ కాలనీ నందు 5.00 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే గ్రామంలో పర్యటించి ఇంటి ఇంటికి వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలను వివరించి ప్రజలకు కరపత్రాను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ పల్లెలు,పట్టణాలు తేడా లేకుండా తెలుగుదేశం నేతలు నెలరోజుల పాటు వాడవాడకూ వెళ్లి సుపరిపాలనలో తొలిఅడుగు 4.1 పేరిట అన్ని గ్రామాల్లో ప్రతి గడపా తొక్కనున్నారు. ఏడాది పాలనలో ఏం చేశాం రాబోయే రోజుల్లో ఏమి చేయబోతున్నామో చెప్పేందుకు ఈ కార్యక్రమం చేపట్టారనీ తెలిపారు.కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత అమలైన కార్యక్రమాలతో పాటు గ్రామాల అభివృద్ధికి సర్కార్ ఎలా కృషి చేసిందో కరపత్రాల ద్వారా వివరించినట్లు తెలిపారు. నెల్లూరుపల్లి కొత్తపాలెం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ హామీ ఇచ్చారు.నెల్లూరు పల్లి కొత్త పాలెం పంచాయతీ నందు 31.60 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు వేసినట్లు తెలిపారు.అనంతరం నెల్లూరు పల్లి కొత్తపాలెం టీడీపీ నేత నెల్లూరు మోహన్ రెడ్డి తన సొంత బంగాళను తెలుగుదేశం పార్టీ కార్యాలయంగా మార్చారు.నూతన హంగులు ఏర్పాటు చేసి పట్టణాలకు దీటుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఏర్పాటు చేశారు.ఈ కార్యాలయంను ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు.పార్టీ కార్యాలయంను ఏర్పాటు చేసిన మోహన్ రెడ్డినీ ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి,నల్లపరెడ్డివినోద్ కుమార్ రెడ్డి, టీడీపీ కోట మండల అధ్యక్షుడు పలగాటి భాస్కర్ రెడ్డి,చిల్లకూరు దశరథ రామిరెడ్డి,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్, పలగాటి జితేంద్ర రెడ్డి,వాక విజయ్ భాస్కర్ రెడ్డి,పల్లె మల్లు వెంకటకృష్ణ రెడ్డి,రమేష్,పాదర్తి కోటేశ్వర రెడ్డి, కోకర్ల మధు యాదవ్,మర్రి పోలయ్య, చాపల శ్రీనివాసులు,ఎంపీటీసీ నారాయణ టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంక్ భద్రతా సమావేశాన్ని నిర్వహించిన డీఎస్పీ వై శ్రీనివాసరావు

**రేణిగుంట స్వర్ణ సాగరం జూలై 29**





జిల్లా ఎస్ పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు, అనంతపురం జిల్లాలో ఇటీవల చోటుచేసుకున్న బ్యాంకు దొంగతన ఘటన నేపథ్యంలో, రేణిగుంట సబ్ డివిజన్ పరిధిలోని రేణిగుంట, ఏర్పేడు మండలాలలో ఉన్న అన్ని బ్యాంకుల మేనేజర్లతో ప్రత్యేక సమావేసాన్ని రేణిగుంట పోలీస్ స్టేషన్‌లో నిర్వహించారు. ఈ సమావేశాన్ని రేణిగుంట సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ వై శ్రీనివాసరావు అద్వర్యంలో నిర్వహించారు. సమావేశంలో బ్యాంకుల భద్రతా పరిరక్షణ, సెక్యూరిటీ మేనేజ్మెంట్, సీసీ కెమెరాల ఏర్పాటు, అలారమ్ వ్యవస్థలు, నైట్ సెక్యూరిటీ గార్డుల వినియోగం వంటి కీలక అంశాలపై చర్చ జరగింది. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు తగిన సూచనలు, ఆదేశాలు మేనేజర్లకు ఇవ్వబడ్డాయి. ఈ సమావేశంలో రేణిగుంట సబ్ డివిజన్‌కు చెందిన పోలీసులు, ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు మరియు సంబంధిత బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఐరాల,జులై 29 స్వర్ణ సాగరం**



ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా పాలనాధికారి సుమిత్ కుమార్. ఐరాల మంగళవారం మండల హెడ్ క్వార్టర్ లో ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా అతనికి చేసిన జిల్లా పాలనాధికారి సుమిత్ కుమార్, రికార్డ్స్ ను పరిశీలించారు జులై 29 జాతీయ ఓరల్ రీహైడ్రేషన్ డే సందర్భంగా ఓఆర్ఎస్ ప్యాకెట్స్ ను డాక్టర్ రెడ్డప్ప కలెక్టర్ ద్వారా ప్రజలకు పంపిణీ చేశారు, గర్భిణీ స్త్రీలు డెలివరీసు గ్రామీణ ప్రాంతంలో జరిగే ఇమేజెస్ అంటే టీకాలు పద్ధతిని గురించి అడిగి తెలుసుకున్నారు, కరెక్ట్ గా వేస్తున్నారా లేదా అని టెలిఫోన్ ద్వారా బెనిఫి షరీస్ నీ కనుక్కొని తనకు నివేదిక సమర్పించాలని డాక్టర్ రెడ్డెప్పకి తెలియజేశారు, ఆస్పత్రి ముందు మొక్కలు నాటడం సంతోషంగా ఉందని ఇంకా ఏదైనా అభివృద్ధికి కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తానని వైద్యాధికారి కి తెలిపారు, ముఖ్యంగా మహిళల కోసం మహిళా డాక్టర్ లేనందున తక్షణమే డిఎం అండ్ హెచ్ ఓ కి ఫోన్ చేసి మహిళా వైద్యురాలిని నియమించాల్సిందిగా ఆదేశాలు ఇచ్చారు, డాక్టర్ రెడ్డప్ప మరియు సిబ్బంది పనితీరును అభినందించారు.

# తిరుత్తణి మురుగన్ సేవలో ఎం.ఎల్.ఎ మురళీమోహన్

**ఐరాల ,జులై 29 స్వర్ణ సాగరం**



తిరుత్తణి మురుగన్ సేవలో పూత లపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ . ఐరాల మంగళవారం పంచమి పర్వదినాని పురస్కరించుకొని పూతలపట్టు శాసనసభ్యులు డా. కలికిరి మురళీమోహన్ తిరుత్తణి ఆరుల్మిగు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయంను సందర్శించారు. ఆలయం వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే మురళీమోహన్ కి తిరుత్తణి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం శ్రీ వల్లి దేవసేన సమేతుడైన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి దర్శనంతరం ఆలయంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు శేషవస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థప్రసాదాలు, స్వామి, అమ్మవార్ల చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐరాల మండల అధ్యక్షులు గంగారపు హ రిబాబు నాయుడు, యాదమరి మండల అధ్యక్షులు మురార్జీ యాదవ్, తవణంపల్లె మ ండల మాజీ తెలుగు యువత అధ్యక్షులు కిరణ్ చౌదరి మరియు నాయకులు పాల్గోన్నారు.

# గ్యాస్ లీకేజీ మాక్ డ్రిల్ పై అవగాహన



## జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి రమణయ్య

**స్వర్ణ సాగరం, ఓజిలి జూలై 29:**

ఓజిలి క్రాస్ రోడ్ సమీపంలో ఉన్న ఏజీ పి సిటీ గ్యాస్ కంపెనీ ఆధ్వర్యంలో గ్యాస్ తరలించే వాహనాల్లో లీకేజీ, ఫైర్ అయినప్పుడు తీసుకోవాల్సిన భద్రత చర్యలు, మరియు సిబ్బందికి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడానికి మంగళవారం మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఫైర్ ఆఫీసర్ రమణయ్య, నాయుడుపేట స్టేషన్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు కుమార్ హాజరై పోలీసు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఏజీపీ గ్యాస్ కంపెనీ రీజనల్ హెడ్ అనిల్ కుమార్ మాట్లాడుతూ గ్యాస్ లీకేజీ ప్రమాదాలను నివారించే విధానాలను తెలియజేశారు. ఈ మాక్ డ్రిల్ లో రీజనల్ హెడ్ అనిల్ కుమార్, ఆపరేషన్ మేనేజర్ సాగర్ విశ్వాస్, సేఫ్టీ మేనేజర్ శబరిబాబు, హెచ్ఆర్ మేనేజర్ శ్రీనివాస్, స్టేషన్ మేనేజర్ సతీష్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎలక్ట్రికల్ పోల్ అభ్యర్థులు కావలెను.



## మున్సిపల్ కమిషనర్, ఫజులుల్లా.

**స్వర్ణ సాగరం(నాయుడుపేట)జులై 29.**

నాయుడుపేట పురపాలక సంఘం పరిధిలో 25 వార్డులను నందు వీధి దీపాలు వెలగనిచోట ఎలక్ట్రికల్ స్తంభాలు,ఎక్కి మరమ్మతులు చేయుటకు గాను 5సంవత్సరాలు అనుభవం కలిగిన 5మంది అభ్యర్థులు కావాలని మున్సిపల్ కమిషనర్ తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎలక్ట్రికల్ పోల్ వెక్కి పరమతులు చేసే వారికి నెలకు 12వేలు రూపాయలు అందజేస్తామని అన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు వారు చదువుకున్న సర్టిఫికెట్లను తీసుకొని దరఖాస్తులతోపాటు మున్సిపల్ కార్యాలయం నందు ఆగస్టు 5వ తేదీ లోపల అందజేయాలని, అంతేకాకుండా స్థానిక అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడునని, మిగిలిన వివరాలకు మున్సిపల్ కార్యాలయంలో పనిచేయు వేళలు టైమింగ్ ఇంజనీరింగ్ విభాగం వద్ద తెలుసుకోవచ్చని అన్నారు..

# ఘనంగా అంతర్జాతీయ మానవ అక్రమ రవాణా దినోత్సవం :

**ఏర్పేడు-స్వర్ణ సాగరం జులై 29**



ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో పాపా నాయుడు పేట జూనియర్ కళాశాల నందు ఘనంగా మానవ అక్రమ రవాణా దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ మండల కోఆర్డినేటర్ సుభాష్ మాట్లాడుతూ బాల బాలికలు ఎదుర్కొంటున్న అక్రమ రవాణా గురించి అక్రమ రవాణా చేసి వాళ్ళ అవయవాలను వారికి తెలియకుండా తీసుకోవడం గురించి తెలియజేశారు ప్రాజెక్టు కోఆర్డినేటర్ నారాయణ మాట్లాడుతూ హ్యూమన్ ట్రాఫిక్ అనేది జరగడం వలన రకరకాల పనులు చేయుటకు, అవయవాల దోపిడీ జరుగుతుంది అని అందరూ జాగ్రత్తగా ఉండాలని అవగాహన కల్పించడం అనేది ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ,ఎంఐఎస్ కోఆర్డినేటర్ మంజుష ప్రగతి సంస్థ కార్యకర్త సుమలత రాజేశ్వరి హాజరయ్యారు

# అన్నదాత సుఖీభవ ఆగస్టు 2వ తేదీ రైతుల అకౌంట్లోకి వస్తుంది.



## వ్యవసాయ శాఖ అధికారి అపోజి

వీకోట స్వర్ణ సాగరం జూలై 29.

చిత్తూరు జిల్లా వి.కోట మండలం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి రైతులకు... అన్నదాత సుఖీభవ పథకం క్రింద ప్రతి రైతుకు వారి వారి అకౌంట్లకు బ్యాంకుల ద్వారా డబ్బులు అందుతుందని, అన్నదాత సుఖీభవ కు సంబంధించి ఇంతకు మునుపే సచివాలయంలోని ఉద్యోగులు రైతులకు ఈ కేవైసీ ఎన్పీసీఐ వంటి కార్యక్రమాలు ఆన్లైన్ ద్వారా నిర్వహించినారు, ఆ సమయంలో కొంతమంది రైతులు అందుబాటు లేకున్నా లేక ఆధార్ అప్డేట్ లింకు కాకను సుమారు వీకోట మండలంలో 131 మంది రైతులు ఎన్పీసీఐ మ్యాపింగ్ పెండింగ్లో ఉన్నందువలన వారి పేర్లను వ్యవసాయ శాఖ కార్యాలయం నందు నోటీసు బోర్డులో ఉంచడమైనది. కావున రైతులు దీనిని గమనించి వెంటనే ఎన్ పి సి ఐ మ్యాపింగ్ చేయించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి అపోజి తెలియజేసినారు. మీ మీ పాసుబుక్కు ఆధార్ కార్డు తీసుకువెళ్లి మీరు అకౌంట్ ఓపెన్ చేసుకోండి బ్యాంకుల్లో తనిఖీ చేసుకోవాలని మరియు అకౌంట్లో యాక్టివ్ గా ఉన్నాయా లేదా అని మరొక మాట చెక్ చేసుకోవాలని రైతులకు తెలియజేసినారు. బ్యాంకుల్లో అకౌంట్లో పని చేయని యెడల పోస్ట్ ఆఫీస్ కార్యాలయము నందు మీ పేరు మీదుగా రైతులు అకౌంట్ ఓపెన్ చేసుకొని వాటిని యాక్టివేషన్ లో ఉంచుకోవాల్సిందిగా తెలియజేసినారు. పై తెలిపిన వన్నీ పగడ్బందీగా ఉన్న ఎడల ఆగస్టు 2వ తేదీ రైతుల అకౌంట్లోకి అన్నదాత సుఖీభవ డబ్బులు వస్తుందని తెలిపారు.

# పి.ఈ.టి మాస్టర్ సుభాన్ పై చర్యలలో అలసత్వం ఎందుకు



## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు

కోట స్వర్ణసాగరం జులై 29

కోట బాలికల హైస్కూల్లో విద్యానభ్యసిస్తున్న విద్యార్థులపై విచక్షణారహితంగా ప్రవర్తించిన పి.ఈ.టి మాస్టర్ సుభాన్ పై 4 రోజులు అవుతున్న అతనిపై చర్యలు తీసుకోవటంలో అలసత్వం ఎందుకు అని అయన ప్రశ్నించారు.దళిత విద్యార్థులకు న్యాయం జరగకపోతే ఆందోళన చేపడుతామని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ శనివారం విద్యార్థినులను విచక్షణారహితంగా కొట్టి గుంజళ్ళు తీయించిన విషయం తెలిసిందే.ఈ విషయం సామాజిక చైతన్య సమితి వారు వెలుగులోకి తేవడంతో బహిర్గతమైందని కోటేశ్వరరావు తెలిపారు.ఈ సంఘటన జిల్లా వ్యాప్తంగా సంచలనం కావడంతో అధికారులతో పాటు ప్రజా సంఘాలు,స్థానిక ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ విద్యార్థులను పరామర్శించడం జరిగిందన్నారు.ఈ విషయమై విద్యాశాఖ అధికారులు స్పందించి పి ఈ టి మా భాష (సుభాన్) ను సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. అయితే అతనిపై ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తుందని ఈ విషయమై రెండు రోజుల్లో ప్రజా సంఘాలతో చర్చలు జరిపి ఆందోళన చేపడుతామని కోటేశ్వరరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యులు పామంజి కృష్ణయ్య,బిజెపి కోట మండల అధ్యక్షులు పులి సురేష్,అంబ్రిషా, వెంకటేశ్వర్లు,సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# బంగారుపాళ్యం తాసిల్దార్ కార్యాలయంలో రికార్డులు తనిఖీ చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్



బంగారుపాళ్యం.స్వర్ణజాగరం.జూలై 29

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపపాళ్యం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాదరి పలు రికార్డులను తనిఖీ చేశారు ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బంగారుపాలెం తాసిల్దార్ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలని భూమి రికార్డులన్నీ సక్రమంగా ఉంచాలని తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ సర్వేరు లావణ్యలకు సూచించారు

# విద్యార్థులకు క్రమశిక్షణ జీవనశైలి వివరించిన డీఎస్పీ వై శ్రీనివాసరావు

## పాల్గొన్న ఎస్సై పీ అరుణ్ కుమార్ రెడ్డి, పీ ఎస్సై బీ స్వాతి, హెడ్ మాస్టర్ వెంకట రమణ

రేణిగుంట స్వర్ణ సాగరం జూలై 29

విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పోక్సో చట్టాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాలు, ఈవ్ టీజింగ్ లపై రేణిగుంట పోలీసులు విస్తృత అవగాహన కల్పిస్తున్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్ ఆదేశాల మేరకు, రేణిగుంట పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ అధికారులు మరియు సిబ్బంది మంగళవారం ఆర్ మల్లవరం ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పోక్సో చట్టాలు, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, బాల్యవివాహాలు, డయల్ 100/112 సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మధ్య తేడా, స్వీయ రక్షణ పద్ధతులు, ఈవ్ టీజింగ్, ప్రేమ పేరుతో మోసాలు, బాల్యవివాహాలు మరియు మహిళలపై జరిగే నేరాలపై మరియు చట్టాలపై, సమాజంలో ఆడపిల్లలు/మహిళలు/యువత ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చిస్తూ, బంగారు భవిష్యత్తు కోసం ఏవిధంగా ప్రవర్తించాలనే అంశాల గురించి వివరించారు. సైబర్ నేరాల విషయంలో ఫేక్ ఎస్ఎంఎస్ లు, ఓటీపీ మోసాలు, బ్యాంకు పేరుతో వచ్చే ఫోన్ కాల్స్, వాట్సప్ ఫేక్ లింకులు, ఫేక్ లోన్ యాప్స్, కేవైసీ మోసాలు, డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలు వంటి వాటి గురించి వివరించారు. ఒకవేళ సైబర్ క్రైమ్ లో బాధితులయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఫిర్యాదు చేసి తగిన వివరాలు తెలపాలని కోరారు. పాఠశాల విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విద్యను, భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. డ్రగ్స్ కేసుల్లో పట్టుబడితే భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు కోల్పోయే అవకాశం ఉందని గుర్తు చేశారు. రోడ్డు భద్రత విషయాల్లో హెల్మెట్, సీటు బెల్ట్ ధరించడం, మైనర్లు



వాహనాలు నడపకూడదని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని వివరించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా డయల్ 100/112 కి కాల్ చేయడం ద్వారా పోలీసుల సహాయం పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమానికి డిఎస్పీ రేణిగుంట వై. శ్రీనివాసరావు, ఎస్ఐ రేణిగుంట పి. అరుణ్ కుమార్ రెడ్డి, పీఎస్ఐ స్వాతి, జీఎంఎస్కే యమునా, హై స్కూల్ హెడ్ మాస్టర్ వెంకట రమణ, ఉపాధ్యాయులు, రేణిగుంట పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ కీటక జనిత వ్యాధులపై ముందస్తు జాగ్రత్తలు అవసరం

వి.కోట స్వర్ణ సాగరం జూలై 29:

చిత్తూరు జిల్లావి.కోట మండలంకలెక్టర్ వారి ఆదేశాలు మేరకు ఎం.పీ.డి.ఓ వారి ఆధ్వర్యంలో ఎంపిడిఓ ఆఫీసు నందుచిత్తూరు జిల్లా మలేరియా అధికారి వారి సమక్షంలో వైద్య ఆరోగ్య సంబంధించిన జాతీయ కీటక జనిత వ్యాధులపై వి.కోట మండలం లోని వివిధ శాఖల అధికారులతో కన్వర్జేన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులు మాట్లాడుతూరాబోవు వర్షాకాలం సందర్భంగా కీటక జనిత వ్యాధులైన మలేరియా ,డెంగు ,చికెన్ గున్యా ,ఫైలేరియా, మెదడు వాపు వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల పై వివిధ శాఖల సమన్వయంతో ముందుకెళ్లాలని తెలిపారు. నీరు నిలవ ఉండే లోతట్టు ప్రాంతాలను గుర్తించటం, పూర్వం పాజిటివ్ వచ్చిన హైరిస్క్ ప్రాంతాలను గుర్తించడం, ముందస్తు ప్రణాళిక తయారుచేసి లార్వా నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, వివిధ రకాల క్రిమి నాశనులను స్ప్రేయింగ్



చేయించుటపై, ఇంటింటి సర్వే పై ప్రత్యేక నిఘా ఉంచి, ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని మరియు వెక్టార్ కంట్రోల్ కార్యక్రమం సక్రమముగా చేయడము, అప్రూవల్, చేయడము,ప్రజల సహకారంతో ఖచ్చితంగా అమలు చేయుట,అలాగే పేడదిబ్బలు, డ్రైనేజెస్, వాటర్ స్టాగ్నేషన్ లో లెవెల్ ఏరియాస్ గుర్తించి క్లియర్ చేయాలి. ఈనెల పూర్తిగా శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ అన్ని పంచాయతీలు కండక్ట్ చేయాలని తెలిపారు. ప్రతిరోజు డైలీ రిపోర్ట్ ఇవ్వాలన్నారు. పంచాయతీల వారిగా డెంగు నివారణ పై, కమిటీలు ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.తదనపుణంగా జాగ్రత్తలు తీసుకుంటే ఈ వ్యాధులను నియంత్రించవచ్చని తెలిపారు. ఆ దిశగా ప్రతి ప్రోగ్రాం అధికారి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈనెల జాతీయ డెంగ్యూ నివారణ మాసం సందర్భంగా అవగాహన కల్పించడమైనది.ఈ కార్యక్రమంలో వి.కోట మండల ప్రజా పరిషత్ అధికారి శ్రీ ఎస్ వర్ణ మాట్లాడుతూ ఎం.ఎల్. హెచ్ .పి ,త్రాగునీటి నాణ్యత పరీక్షలు సకాలములో నిర్వహించి రిపోర్ట్స్ ఎంపీడీవో కు కూడా పంపించాలనితెలియచేసారు.ఓగు పిహెచ్ వైద్యాధికారి డా:మాధవి, వి.కోట మండలం లోని సర్పంచులు, మండలము లోని పంచాయతీ సెక్రటరీలు, ఏ.ఎన్.ఎం, మరియు ఎమ్.ఎల్.హెచ్.పి వివిధ సమన్వయ శాఖలఅధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నాగ పంచమి సందర్భంగా అట్లూరి వేణుగోపాల్ చె నాగదేవతలకు పూజా కార్యక్రమం.



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.జూలై 29

చిత్తూరు జిల్లా బంగారుపాల్యం మండలం బొమ్మాయపల్లె గ్రామం శ్రీ వజ్రాలపురం బోయకొండ గంగమ్మ దేవస్థానం ఆవరణలో అట్లూరి వేణు గోపాల్ కుటుంబ సభ్యులచే నిర్మించిన శ్రీ నాగదేవతలగుడిలో నాగపంచమి శుభ సందర్భంగా నాగదేవత లకు పూజలు నిర్వహించి అట్లూరి వేణు గోపాల్ కుటుంబ సభ్యులు భక్తులకు అన్నదాన ప్రసాదాలు మంగళవారం అందచేసారు.ఈకార్యక్రమంలో ఆలయం కమిటీ సభ్యులు బుస్సా నాగరాజ గౌడ్, యం.శివలింగయ్య,అట్లూరి ఎల్లప్పగౌడ్, లేబాకుల మురళిగౌడ్,రాజేంద్ర నాయుడు,రాంమూర్తి నాయుడు,సుబ్బానాయుడు,శంకరయ్య, తులసి,బాబు,మేనేజర్ మొగిలప్ప,అర్చకులు మొగిలప్ప స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాపై అధికారులు స్పందన

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్



లై 29న శ్రీకాళహస్తిలో, స్వర్ణముఖి నదిలో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాల గురించి జూలై 28న 'స్వర్ణ సాగరం' పత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. శ్రీకాళహస్తి, ఏర్పేడు మండలాల మధ్య ప్రవహించే ఈ నదిలో ఇసుక తవ్వకాలను అరికట్టాలని స్థానికులు, రైతులు విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి తహసీల్దార్ ఆదేశాల మేరకు సంబంధిత విఆర్ఓ ఇసుక తవ్వకాలను నిలిపివేశారు. అధికారుల చర్యలను స్థానికులు స్వాగతిస్తూ, పర్యావరణ పరిరక్షణ, భూగర్భ జలాల సంరక్షణ కోసం ఇటువంటి చర్యలు కొనసాగాలని కోరుతున్నారు.

# గుండ్ల కట్టమంచి హై స్కూల్ లో ఈశ్వర్ కళ్యాణ్ అభయ ఫౌండేషన్ ద్వారా నోటు పుస్తకాల పంపిణీ





బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.జులై 29

బంగారుపాళ్యం మండలంలోని గుండ్ల కట్టమంచి ప్రభుత్వ స్కూల్ నందు ఈశ్వర్ కళ్యాణ్ అభయ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు ఈశ్వర్ కళ్యాణ్ వీరిద్దరూ మాట్లాడుతూ ఈశ్వర్ కళ్యాణ్ అభయ ఫౌండేషన్ ద్వారా గత 17 సంవత్సరాలుగా ప్రభుత్వ స్కూళ్లకు పేద విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం చేస్తున్నామని తెలియజేశారు ప్రతి విద్యార్థి ఉన్నతమైన చదువులు చదివి ఐఏఎస్ ఐపీఎస్ లు కావాలని ఎయిర్ ఫోర్స్ నేవీ ఇలాంటి ఉద్యోగాలు చేయాలని అందుకు అవసరమైన తన పుస్తకాల రూపంలో సహాయం చేసేందుకు ఈశ్వర్ కళ్యాణ్ అభయ ఫౌండేషన్ ఎల్లప్పుడు ముందు ఉంటుందని తెలియజేశారు మన బంగారు పాల్యం మండల స్థాయిలో నియోజకవర్గ స్థాయిలో జిల్లాస్థాయిలో అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పుస్తకాల పంపిణీ చేసేందుకు కసరత్తులు చేస్తున్నట్టు తెలియజేశారు ఇప్పటివరకు సంవత్సరానికి 10000 పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని ఈ సంవత్సరం 25 వేల పుస్తకాలు పంపిణీ చేశామని తెలియజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బంగారుపాలెం మండల టిడిపి మాజీ అధ్యక్షులు ఎన్ పి జయ ప్రకాష్ నాయుడు, ప్రస్తుత బంగారుపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్ పి ధరణి మాట్లాడుతూ చదువు అనేది సంస్కారాన్ని నేర్పుతుందని ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు నేర్చుకొని ఉన్నత స్థాయికి వెళ్లాలని ప్రతి మనిషిలో ఏదో ఒక టాలెంట్ దాగి ఉంటుందని దాని ప్రకారమే ముందుకు వెళ్లాలని ఈశ్వర్ కళ్యాణ్ ఫౌండేషన్ అధినేతలను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఈశ్వర్ కళ్యాణ్ ఫౌండేషన్ అధినేతలు పిల్లలతో కొద్దిసేపు ముచ్చటించి వారితో సరదాగా గడిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జీడీ నెల్లూరు ఎన్నికల పరిశీలకులు ఎన్ పి భాస్కర్ నాయుడు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎన్ పి ధరణి జనార్దన్ గౌడ్ వాణిజ్య విభాగ అధ్యక్షుడు మాధవ నాయుడు, మండల ఎంఈఓ నాగేశ్వరరావు ఎంఈఓ 2 రమేష్,బుజ్జి నాయుడు, నరేష్, శ్రీ ఇండస్ట్రీస్ స్టాఫ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు స్కూల్ కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు

# శ్రీకాళహస్తి వన్‌టౌన్ పోలీసులు ఇంటి దొంగను అరెస్ట్ చేశారు - 27 లక్షల విలువైన బంగారం స్వాధీనం

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్న నేరస్థుడిని శ్రీకాళహస్తి వన్ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు.నిందితుడి నుండి 27 లక్షల విలువైన బంగారాన్ని పోలీసు సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు.నిందితుడు మీదూరి సునీల్, నెల్లూరు జిల్లాలోని నెల్లూరు నగరంలో బోడిగాడితోట, పాతచెక్ పోస్ట్ సమీపంలో జాఫర్ సాహెబ్ కాలవకట్ట వద్ద నివాసం ఉంటున్నారు.తాజాగా శ్రీకాళహస్తి సబ్ డివిజన్ పరిధిలో తొమ్మిది ఇళ్లలో చోరీలు చేసినట్లు పోలీసులు గుర్తించారు.

జిల్లా ఎస్పీ ఇళ్లలో జరుగుతున్న దొంగతనాలపై ప్రజలకు విజ్ఞప్తి చేశారు.దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.విహార యాత్రలకు గానీ, దేవాలయాల దర్శనానికి గానీ, ఊళ్లకు వెళ్తున్నప్పుడు గానీ పోలీసులకు సమాచారం ఇస్తే మీ ఇళ్లకు ఎల్ హెచ్ ఎం ఎస్ కెమెరాలు అమర్చి రక్షణ కల్పిస్తామని తెలిపారు.ఎవరైనా



దొంగ వచ్చినప్పుడు ఎల్ హెచ్ ఎం ఎస్ కెమెరాలో ఉన్న అలారం కమాండ్ కంట్రోల్ కు చేరుతుందని వివరించారు.కమాండ్ కంట్రోల్ కు అలారం చేరగానే బ్లూ కోట్స్ బృందం ద్వారా దొంగలను పట్టుకుంటామని తెలిపారు.ఇది పూర్తిగా ఉచిత సేవ అని, పోలీసులే స్వయంగా వచ్చి కెమెరాలు అమరుస్తారని తెలిపారు.8099999977 ఈ నంబర్ కు వాట్సాప్ ద్వారా సమాచారం అందించాలని కోరారు.ప్రజలు సహకరిస్తే దొంగతనాలు కొంతవరకు నివారించవచ్చని అన్నారు.

రెండు నెలల్లో ఒక కోటి పది లక్షలకు పైగా రికవరీ చేసినట్లు తెలిపారు.ఇలాంటి దొంగలను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

జిల్లా వ్యాప్తంగా 75 మంది దొంగలను అరెస్టు చేశామని తెలిపారు.పాత నేరస్తుల కదలికలపై నిరంతరం నిఘా పెట్టామని అన్నారు.ఈ ఏడాది చివరి నాటికి 75 కేసులను ఛేదించి 80 శాతం రికవరీ చేసే విధంగా ప్రణాళికలు రూపొందించామని పేర్కొన్నారు.

# జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాను మర్యాద పూర్వకంగా కలిసిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్





కనిగిరి స్వర్ణ సాగరం జూలై 29

ప్రకాశం జిల్లా కలెక్టర్ అన్సారియాను మంగళవారం కనిగిరి మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టర్ బాద్యతలు చేపట్టి సంవత్సరం పూర్తయన సందర్భంగా కలిశారు.ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లడుతూ కనిగిరి పురపాలకసంఘం అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయింపు, రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల సమస్యలను పరిష్కరించారని తెలిపారు.కనిగిరి మునిసిపాలిటి అభివృద్ధి, మౌలిక వసతుల పెంచాలని కలెక్టర్ దృష్టికి తెలియ చేశానని తెలిపారు. అంశాలపై పూర్తిగా సానుకూలంగా స్పందించి త్వరలోనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# తొలి అడుగు - పిలుస్తుంది రా... కదలిరా,



స్వర్ణ సాగరం- తొట్టంబేడు,

శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలోని జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో,

శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి సూచనల మేరకు, తొట్టంబేడు పంచాయతీ పరిధిలోని చిలకావారి కండ్రిగ, ఈదులగుంట గ్రామాల్లో"సుపరిపాలనలో తొలి అడుగు – పిలుస్తుంది రా... కదలిరా" కార్యక్రమం వేడుకగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ తొట్టంబేడు మండల అధ్యక్షులు రావెళ్ల మునిరాజా నాయుడు ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు,బూత్ ఇంచార్జులు:–

దళవై వెంకటేష్, కిష్టయ్య, చంద్ర, శ్రీను, భీమల భాస్కర్, చిలకూరు మని, మారయ్య, శివ, బాబ్జి, రాజా, రామయ్య, కిష్టయ్య,యూనిట్ ఇంచార్జులు:–లెక్కల మురళి నాయుడు, చింతబట్ల భాస్కర్ నాయుడు, రామానాయుడు, భయ్యా రెడ్డి, రాజేంద్ర, ఓబుల్ రెడ్డి, రమణారెడ్డి, సుశేఖర్ నాయుడు,కనపర్తి శంకర్ నాయుడు, కనపర్తి మురళి నాయుడు, మోహన్ నాయుడు, జగన్నాథ నాయుడు, శంకరయ్య, వెంకట కృష్ణయ్య, కనపర్తి చలపతి,

ఎస్. సి నాయకులు:–తొట్టంబేడు మండల ఎస్. సి సెల్ అధ్యక్షులు నెలబల్లి సునీల్, సింగమల భాస్కరయ్య, గున్నయ్య, ఈదూరు పెంచలయ్య, చీకటి వేణు, చిట్టత్తూరు మని, చంద్ర, కల్లిపూడి సుబ్రహ్మణ్యంఎక్స్–సర్పంచులు:– చలపతి, విజయకుమార్మహిళా నాయకులు:–సరోజనమ్మ, రమాదేవి, చంద్రకళ, మాధవి, రత్న, సుప్రియ, నీరజ, అమ్ములమ్మ, గజలక్ష్మిఈ కార్యక్రమ ఉద్దేశ్యం:–తెలుగుదేశం పార్టీ ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలు ఎలా నెరవేర్చారో తెలియజేసేందుకు, గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రజల అభిప్రాయాలను సేకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామ కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు విశేషంగా పాల్గొన్నారు.

# మాదన్న గారి పల్లె లో సుపరి పాలనలో తొలి అడుగు





స్వర్ణ సాగరం – వెంకటగిరి

వెంకటగిరి నియోజకవర్గం నందు సుపరిపాలనలో తొలి అడుగు...ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం లో భాగంగా కలువాయి మండలములోని మాదన్నగారిపల్లి పంచాయతీ నందు రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య తో కలిసి పాల్గొన్న శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలో అమలు చేసిన పథకాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించడమైనది ఎన్టీఆర్ భరోసా పింఛన్, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాల అమలుపై ప్రజలను ఆరా తీసిన కురుగొండ్ల ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ, ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకం ప్రారంభిస్తున్నట్లు వెల్లడిసూపర్ సిక్స్ పథకాల హామీని నెరవేర్చడంతో పాటు రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలియజేయడమైనదిసీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బాబు సారధ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో ఏపీ కొత్త చరిత్ర సృష్టిస్తోందన్న తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జీలు, నియోజకవర్గం అనుబంద కమిటీ సభ్యులు, నియోజకవర్గం, మండల కమిటీ సభ్యులు, యువత, TNSF కమిటీ సభ్యులు,ఐటీడీపి నాయకులు, స్థానిక గ్రామ నాయకులు, కార్యకర్తలు, బూత్, కుటుంబ సాధికార సారధ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి పట్టణంలో వాల్ చార్ట్స్ పంపిణీ




స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి పట్టణంలోని 16వ వార్డు మున్సిపల్ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో ప్రియాంక గాంధీ సంఘటన్ స్టేట్ ప్రెసిడెంట్ శ్రీ షేక్ కరీముల్లా ఆధ్వర్యంలో వాల్ చార్ట్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఆంధ్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తయ్య నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డాక్టర్ బత్తయ్య నాయుడు చేతుల మీదుగా పాఠశాల సూపర్వైజర్ శ్రీ చంద్రశేఖర్ యాదవ్ కి వాల్ చార్ట్స్ అందజేయబడ్డాయి. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థులందరూ చక్కగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని, ప్రజాసేవలో, తల్లిదండ్రుల సేవలో, దేశభక్తిలో ముందుండాలని, ఉపాధ్యాయులను గౌరవించాలని డాక్టర్ బత్తయ్య నాయుడు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ షేక్ కరీముల్లా, శ్రీ సయ్యద్ జిలాని భాష, శ్రీ నాగురయ్య, శ్రీ శివయ్య, శ్రీ షేక్ నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్ టోపీ వివాదం: వైయస్సార్సీపీ నేత షేక్ సిరాజ్ ఆందోళన

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్



నంద్యాల జిల్లా ఆత్మకూరు ఆర్టీసీ డిపో డ్రైవర్ శ్రీశైలం విధి నిర్వహణలో భాగంగా ఆలయానికి వెళ్ళిన సందర్భంలో, ఆలయ గేటు వద్ద టోపీ తీసివేయాలని సెక్యూరిటీ సిబ్బంది కోరడం వివాదాస్పదంగా మారింది. దీనిపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేయడంతో కానిస్టేబుల్ బస్సును ఆపాలని ఒత్తిడి చేశారు. ఈ సంఘటన వీడియో రూపంలో వైరల్ కావడంతో రాష్ట్ర వైయస్సార్ పార్టీ సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ భాష స్పందించారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్ అనే భేదభావాలు లేకుండా సోదరభావంతో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రస్తుత ప్రభుత్వం మరో ఉత్తరప్రదేశ్ లాగా మార్చాలని చూస్తోందని, పరోక్షంగా మైనారిటీలపై వివక్ష చూపుతోందని, ఇది రాజ్యాంగ విరుద్ధమని ఆయన అభిప్రాయపడ్డారు. దేవుళ్లకే కులమతాలు లేనప్పుడు సెక్యూరిటీ సిబ్బందికి ఆ అవసరం ఏమిటని, దీని వెనుక ఉన్న మర్మమేమిటని, ఇంతకాలం లేని ఈ మత వివక్ష ఇప్పుడు ఎందుకు వచ్చిందని, దీని వెనుక కుట్రదారులు ఎవరని, హిందూ ముస్లింల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నదెవరని ప్రశ్నించారు. దీనిని చిన్న విషయంగా తీసుకోకుండా సిబిఐ దర్యాప్తు జరిపించి నిజానిజాలు తేల్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఆంధ్రప్రదేశ్ మైనారిటీ కమిషన్ కూడా ఈ విషయాన్ని లోతుగా పరిశీలించాలని, లేనిపక్షంలో ఆంధ్రప్రదేశ్ కూడా మరో ఉత్తరప్రదేశ్ గా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. టోపీ ధరించినందుకు ఇలా అవమానించడం బాధాకరమని, మత దృక్పథంతో వ్యవహరించిన సిబ్బందిని వెంటనే తొలగించాలని, మానవత్వంతో వ్యవహరించాల్సిన సెక్యూరిటీ సిబ్బంది మతం పేరుతో అవమానించడం చాలా బాధాకరమని, విధి నిర్వహణలో శ్రీశైల క్షేత్రానికి భక్తులను తీసుకెళ్తున్న బస్సును ఆపడం అవమానకరమని, దైవ దర్శనానికి వెళ్లే భక్తులకు కూడా మతం రంగు పూయడం సరికాదని, దేవుళ్లకు అన్ని కులాలు, మతాలు సమానమేనని, దేవుళ్లకే లేని మతాలు వీరికెందుకని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఇలాంటివి పునరావృతమైతే వైయస్సార్సీపీ పార్టీ తరపున మతోన్మాదులను ఎదుర్కొంటామని హెచ్చరించారు. ఆలయ కార్యనిర్వహణాధికారితో చర్చించామని ఆర్టీసీ అధికారులు తెలిపారు.

# అంగన్వాడీ టీచర్స్‌కు ఏ విటమిన్ మాత్రలు పంపిణీ చేసిన డాక్టర్ శేషాద్రి



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం. జూలై 29

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం ICDS కార్యాలయంలో మంగళవారం బంగారుపాళ్యం లోని గ్రేడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు డా.శేషాద్రి మరియు ఐసిడిఎస్ పిడి వినూత ఆధ్వర్యంలో విటమిన్ ఏంజిల్స్ వారు సరఫరా చేసిన ఏ విటమిన్ క్యాప్సూల్ ద్రవం అంగన్వాడీ టీచర్స్ కు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్బంగా గ్రేడ్స్ అధ్యక్షులు డా.శేషాద్రి మాట్లాడుతూ 6 నెలల నుండి 5 సంవత్సరాల వరకు విటమిన్ ద్రవం వేయడం వలన పిల్లలకు కంటి చూపు, బలం, ఆరోగ్యంగా ఉంటారని తెలియ చేశారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ పాల్గొనడం జరిగింది

# చోరీ కేసులో వ్యక్తి అరెస్ట్ సొత్తు రికవరీ

స్వర్ణ సాగరం బైరెడ్డిపల్లి జూలై 29:-



చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లిలో జరిగిన రెండు చోరీ కేసులలో ఓ వ్యక్తిని అరెస్ట్ చేసి చోరీ సొత్తును రికవరీ చేసినట్లు ఎస్సై పరశురాముడు తెలిపారు. ఏఎన్ ఫ్యాషన్ షాపు నుంచి బట్టలు, నగదు, మరో రోజు ఓ ఇంటి నుంచి బంగారు, వెండి నగలు చోరీ చేశారు. ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి నగదు, బంగారు, వెండి రికవరీ చేసి రిమాండ్కు తరలించినట్లు తెలిపారు.కేసులను ఛేదించిన బైరెడ్డిపల్లి పోలీసులను జిల్లా SP అభినందించారు.

# ఎం.యు.పి పాఠశాలలో వాల్ చార్ట్స్ పంపిణీ చేసిన డాక్టర్ బత్తయ్య నాయుడు





స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి,

శ్రీకాళహస్తి నియోజకవర్గం శ్రీకాళహస్తి పట్టణంలోని 16వ వార్డులో ఉన్న మున్సిపల్ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో, ప్రియాంక గాంధీ సంఘటన్ స్టేట్ ప్రెసిడెంట్ షేక్ కరీముల్లా ఆధ్వర్యంలో వాల్ చార్ట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరై,తన చేతుల మీదుగా వాల్ చార్ట్స్‌ను పాఠశాల సూపర్వైజర్ చంద్రశేఖర్ యాదవ్కు అందజేశారు.అనంతరం డా. బత్తయ్య నాయుడు పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ,ı "నేటి బాలలే రేపటి పౌరులు. పిల్లలు బాగా చదువుకుని మంచి ఉద్యోగాలలోకి వెళ్లాలి.దేశానికి సేవ చేయాలనే ఆత్మీయత కలిగి ఉండాలి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గొప్ప సేవకులు – వారిని గౌరవించాలి" అని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యులు నాయకులు,

కాంగ్రెస్ నాయకులు – షేక్ కరీముల్లా, సయ్యద్ జిలాని భాష, నాగురయ్య, శివయ్య, షేక్ నిజాముద్దీన్ తదితరులు.

# మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పర్యటనను విజయవంతం చేద్దాం..!

స్వర్ణసాగరం-వెంకటగిరి

31న నెల్లూరులో పర్యటించనున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇటీవల అక్రమ కేసులో అరెస్ట్ అయిన కాకాణి గోవర్ధన్ రెడ్డి, తన నివాసంపై టిడిపి అల్లరి మూకలు దాడికి పాల్పడిన మాజీ మంత్రి నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి లను పరామర్శించనున్న వైఎస్ జగన్..

వైఎస్సార్సీపీ శ్రేణులు తరలిరావాలంటూ వెంకటగిరి నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి పిలుపు.. కూటమి ప్రభుత్వం వైఎస్ఆర్సిపి ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, మాజీమంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ని అక్రమ కేసులో అరెస్టు చేయడం, మాజీ మంత్రి నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి నివాసం పై ఇటీవల పలువురు టిడిపి అల్లరి మూకలు దాడి చేసిన నేపథ్యంలో వారి ఇరువురిని పరామర్శించేందుకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 31వ తేదీన



నెల్లూరు రానున్నారని ఆయన పర్యటన ను విజయవంతం చేద్దామని వెంకటగిరి వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వంపై పెరుగుతున్న ప్రజా వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకు ప్రజా గొంతుకను వినిపిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకుల పై అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారని విమర్శించారు. వైయస్ఆర్సీపీ నాయకులను పరామర్శించేందుకు వస్తున్న వైఎస్ఆర్ సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనలను అడ్డుకునేందుకు ఆంక్షలు పెడుతున్న కూటమి ప్రభుత్వం వైఖరిని అన్ని వర్గాల ప్రజలు ఖండించాలని తెలిపారు. 31న నెల్లూరు లో జరిగే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పర్యటనలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలియజేశారు

# శివుని దర్శించుకున్న ఇస్రో చైర్మన్



స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి

ఇస్రో చైర్మన్ నారాయణన్ మంగళవారం కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ అధికారులు సాంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. స్వామీ, అమ్మవార్లను దర్శించుకుని అనంతరం గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులు ఆశీర్వచనాలు పలికి ముక్కంటి తీర్థప్రసాదాలు, జ్ఞాపికలు అందజేశారు. అనంతరం ఆలయం వెలుపల ఇస్రో చైర్మన్ నారాయణ మీడియాతో మాట్లాడుతూ శ్రీహరికోటలోని షార్ కేంద్రంగా ఈ నెల 30వ తేదీన చేపట్టనున్న జిఎస్ఎల్వి ఎఫ్– 16 రాకెట్ ప్రయోగం విజయవంతం కావాలని ఆదిదంపతుల అనుగ్రహం కోరినట్లు తెలిపారు.

# లాడ్జీల్లో ఆకస్మిక తనిఖీలు




స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి

పట్టణంలోని పలు లాడ్జీలలో సోమవారం రాత్రి డిఎస్పి నరసింహమూర్తి సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. రికార్డులను పరిశీలించి గదులలో విస్తృతంగా సోదాలు చేశారు. బస చేయడానికి వచ్చే వారి గుర్తింపు కార్డులు, వివరాలను రికార్డుల్లో సక్రమంగా నమోదు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. లాడ్జిల కేంద్రంగా నేరస్తులు పాగా వేసినా, అసాంఘిక కార్యక్రమాలు జరిగినా కఠిన చర్యలు తప్పవని డిఎస్పీ హెచ్చరించారు. కార్యక్రమంలో టూ టౌన్ సీఐ నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాట ఇచ్చా.. నిలబెట్టుకున్నా



## స్కిట్ కు నాలుగేళ్లలో జాతీయ ఖ్యాతి

## ఎమ్మెల్యే బొజ్జల

స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలకిచ్చిన ఎన్నికల హామీ మేరకు స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలకు తిరిగి ప్రాణం పోశా.. మాట నిలబెట్టుకున్నానని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు. ఒకప్పుడు తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి మానస పుత్రికగా విరాజిల్లి, వైసిపి పాలనలో నిరాదరణకు గురైన స్కిట్ కు మంత్రి లోకేష్ జవసత్వాలు నింపారనీ, ఆయన మేలు ఆజన్మాంతం గుర్తుంచుకుంటానని అన్నారు. జేఎన్టీయూ అనంతపురం అనుబంధంగా స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 28వ తేదీ నుంచి రెండో దశ వెబ్ కౌన్సిలింగ్ ప్రారంభమైన నేపథ్యంలో మంగళవారం జేఎన్టీయూ వైస్ ఛాన్సిలర్ సుదర్శన్ రావు తో కలిసి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి స్కిట్ ను సందర్శించారు. వచ్చే నాలుగేళ్లలో దేశం గర్వించదగ్గ ఇంజనీరింగ్ కళాశాలగా స్కిట్ ను తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. ముక్కంటి ఆశీస్సులతో, జేఎన్టీయూ బ్రాండ్ తో స్కిట్ ఖ్యాతిని దశదిశలా వ్యాప్తి చెందిస్తామని స్పష్టం చేశారు. సిబ్బంది నియామకం జేఎన్టీయూ చూసుకుంటుందని తెలిపారు. ఈవో బాపిరెడ్డి, బొజ్జల రిషితా రెడ్డి, టీడీపీ నేతలు రంగినేని చెంచయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలన తొలి అడుగు



ఏర్పేడు-స్వర్ణ సాగరం జులై 29

బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలతో ఏర్పేడు మండలం మడిబాక %రాజులకండ్రిగ గ్రామములో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమము లో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచినారు మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు %ఽ% రెడ్డివారి గురువారెడ్డి, పేరం ధనంజయులు నాయుడు పున్నారావు ,రాయపనేని మల్లిఖార్జున నాయుడు రవి నాయుడు, శివశంకర్ రెడ్డి, చంద్రారెడ్డి, మోహన్ నాయుడు, సూరినాయుడు, బాబునాయుడు, హరిప్రసాద్, సుధాకర్, భక్తవాచలనాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు, దినకర్ నాయుడు, పళని, రమేష్, సారధి, శ్రీనివాసులు రాజు, సుబ్రహ్మణ్యం రాజు, చంగలరాజు, పట్టాభి, మురళి రాజు, మాధవరాజు, రమణరాజు, వరదరాజు, చిరంజీవులు నాయుడు, కేశినేని సుబ్రహ్మణ్యం, యాదవ్, డాక్టర్ మునెయ్య,క్రిష్ణప్ప మొదలియర్, సీతపతి ఆచారి, క్రిష్ణవేణి, హంస, గౌరీ, గుణయాదవ్, రాచటి సుబ్రహ్మణ్యం, భూపతి నాయుడు, దొరస్వామి, రమేష్ యాదవ్, రవిరెడ్డి, నరేంద్ర, , పూడి మురళి, బాలకృష్ణ, జయప్రకాశ్ నారాయణ, అశ్వాదామా, రాఘవేంద్ర, మునెయ్య, మాణి, నరసింహులునాయుడు, సుబ్బు యాదవ్, సత్యం,అంకయ్య, ప్రసాద్ నాయుడు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు% కార్యకర్తలు, మడిబాక రాజులకండ్రిగ పంచాయతి టీడీపీ నాయకులు పాలుగున్నారు

# నిందితులను పట్టుకున్న నాగలాపురం పోలీసులు



నాగలాపురం -స్వర్ణ సాగరం జూలై 29:

నాగలాపురం పట్టణంలోని ముస్తఫా టెక్స్టైల్స్ దుకాణంలో 20 వ తేదీన గుర్తు తెలియని నిందితులు షట్టర్‌ను రాడ్డులతో బలవంతంగా పగులగొట్టి, దాదాపు 25 షర్టు,10 ప్యాంట్లు,20 షార్టులు,రూ 3,500 నగదు చోరీ చేశారు. ముస్తఫా టెక్స్టైల్స్ షాపు యజమాని శ్రీ షేక్ ముస్తఫా 24 వ తేదీన పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయగా, ఆ ఫిర్యాదు ఆధారంగా సబ్ ఇన్స్పెక్టర్ సునీల్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.క్రైం స్పాట్ వద్ద ఉన్న సీసీటీవీ ఫుటేజ్ను పరిశీలించగా,నిందితుల ముఖాలు మరియు కదలికలు స్పష్టంగా కనిపించాయి,ఆదే రాత్రి నిందితులు అదే వీధిలోని మరో నాలుగు షాపుల్లో దొంగతనయత్నాలు చేసినట్టు సీసీటీవీ ఫుటేజ్లలో ఉన్న వారి ప్రయత్నాలు విఫలమయ్యాయి.నిందితుల ఫుటేజ్లను గుర్తింపు కోసం వివిధ క్రైమ్ టీంలకు పంపించారు.ఈ కార్యక్రమం అనంతరం నాగలాపురం టౌన్‌కు చెందిన ఒక జువెల్లరీ షాప్ యజమాని ఫుటేజ్లో కనిపించిన ఒక నిందితుడిని గుర్తించారు.ఈ విశ్వసనీయ సమాచారం ఆధారంగా ముగ్గురు నిందితులను పట్టుకున్నారు. ముగ్గురు నిందితుల వేరు వేరు వేలిముద్రలు,చెయ్యి ముద్రలు,పాద ముద్రలు తీసుకుని,ఫింగర్ ప్రింట్ బ్యూరో (FPB),తిరుపతికి పరీక్ష కోసం పంపారు.నిందితుల కాల్ రికార్డులు సేకరించి,వారి లొకేషన్,పరిచయాలు,ఇతర నేరాలలో సంబంధాన్ని తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెషనల్ సబ్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముక్కంటిని దర్శించుకున్న మంత్రి కందుల




స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి

ఆంధ్రప్రదేశ్ టూరిజం, సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్ మంగళవారం కుటుంబ సమేతంగా విచ్చేశారు. ఆయనకు ఆలయ అధికారులు సాంప్రదాయ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేద పండితులు ఆశీర్వచనాలు పలికి ముక్కంటి తీర్థ ప్రసాదాలు, జ్ఞాపికలు అందజేశారు. జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ మంత్రిని మర్యాదపూర్వక కలిసి శ్రీకాళహస్తి ప్రాంత రాజకీయ పరిస్థితులపై వివరించారు.

# నైట్ షెడ్యూల్ టైం..


## రాంచరణ్ పెద్ది షూటింగ్ ఇప్పుడెక్కడ జరుగుతుందో తెలుసా..?



ఉప్పెన ఫేం బుచ్చిబాబు సాన డైరెక్షన్‌లో టాలీవుడ్ స్టార్ యాక్టర్ రాంచరణ్ నటిస్తోన్న చిత్రం పెద్ది పాన్ ఇండియా రూరల్ స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో జాన్వీకపూర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. పెద్ది షూటింగ్‌కు సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్ బయటకు వచ్చింది. ప్రస్తుతం నైట్ (రాత్రిపూట) షూటింగ్ కొనసాగుతుంది. రామోజీఫిలింసిటీలో రాంచరణ్ అండ్ టీంపై వచ్చే సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. ఈ షెడ్యూల్‌లో జాన్వీకపూర్, రాంచరణ్‌పై వచ్చే పాటను కూడా షూట్ చేయనున్నారట. త్వరలోనే షూటింగ్‌కు సంబంధించి మరిన్ని వివరాలపై క్లారిటీ రానుందని తెలుస్తోంది. పెద్ది మార్చి 27న 2026న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రంలో జగపతిబాబు, దివ్యేందు శర్మ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. శంకర్ డైరెక్షన్‌లో వచ్చిన గేమ్ ఛేంజర్ బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. దీంతో ఉప్పెన డైరెక్టర్‌తో ఈ సారి ఎలాగైనా మంచి హిట్టుకొట్టాలని చూస్తున్నాడు.

# ఫ్యాషన్‌షోలో తళుక్కుమన్న జాన్వీ కపూర్






# భయపెట్టిస్తోన్న ప్రభాస్ తాత

గ్లోబల్ స్టార్ ప్రభాస్ టాలీవుడ్ దర్శకుడు మారుతి డైరెక్షన్‌లో నటిస్తోన్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ రాజాసాబ్ హారర్ కామెడీ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీలో మలబారు భామ మాళవిక మోహనన్ ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ చిత్రం పలుమార్లు వాయిదా పడుతూ వస్తోంది. ఫైనల్‌గా ఈ చిత్రాన్ని డిసెంబర్ 5న విడుదల చేస్తున్నారు. కాగా ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ బాలీవుడ్ స్టార్ యాక్టర్ సంజయ్ దత్ లుక్ ఒకటి విడుదల చేశారు. ఈ చిత్రంలో సంజయ్ దత్ ప్రభాస్ తాత పాత్రలో నటిస్తున్నాడు. మున్నాభాయ్ బర్త్ డే సందర్భంగా మేకర్స్ రాజాసాబ్ నుంచి కొత్త పోస్టర్ విడుదల చేశారు. రాజాసాబ్‌లో సంజయ్ దత్ సంజూబాబా పాత్రలో కనిపించబోతున్నాడని తెలియజేస్తూ రిలీజ్ చేసిన పోస్టర్ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. భారీగా పెరిగిన తలవెంట్రుకలు, గడ్డంతో సంజూ బాబా పాత్ర సినిమాకే హైలెట్‌గా నిలువబోతున్నట్టు తాజా స్టిల్ చెప్పకనే చెబుతోంది. మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన రాజాసాబ్ గ్లింప్స్‌లో ప్రభాస్ సూపర్ స్టైలిష్‌గా చేతిలో పూలబొకే పట్టుకొని అద్దంలో తనను తాను చూసుకుంటూ.. పూలు చల్లుతూ నయా లుక్‌లో కనిపిస్తూ అభిమానులకు విజువల్ ట్రీట్ ఇవ్వడం పక్కా అని క్లారిటీ ఇచ్చేస్తున్నాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీ మోషన్ పోస్టర్ రికార్డ్ బ్రేకింగ్ వ్యూస్‌తో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచిన విషయం తెలిసిందే.



# ప్రభాస్ మనసు గెలుచుకున్న మహావతార్ నరసింహ..

## పవర్ ఫుల్ విజన్ అంటూ కామెంట్

హరిహర వీరమల్లు చిత్రం రిలీజ్ అయిన తర్వాతి రోజు సైలెంట్‌గా థియేటర్స్‌లోకి వచ్చి కేవలం మౌత్ టాక్‌తో భారీ కలెక్షన్స్ సాధిస్తున్న చిత్రం మహావతార్ నరసింహ. 50 ఏళ్ల క్రితం వచ్చిన క్లాసిక్ మూవీ "భక్త ప్రహ్లాద" తెలుగు సినిమా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. శ్రీ మహావిష్ణువు భక్తుడైన ప్రహ్లాదుని జీవితం ఆధారంగా రూపొందిన ఆ చిత్రం, అప్పట్లో అన్ని వర్గాల ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఎస్వీ రంగారావు హిరణ్యకశిపుడిగా, అంజలీదేవి ప్రహ్లాదుని తల్లిగా, తరుణ్ మదర్ రోజారమణి ప్రహ్లాదుడిగా నటించిన ఈ చిత్రానికి చిత్రపు నారాయణమూర్తి దర్శకత్వం వహించారు. మెయ్యప్పన్ నిర్మించిన ఈ చిత్రం ప్రహ్లాదుడి కథకు సినిమాటిక్ రిఫరెన్స్‌గా నిలిచిపోయింది. అయితే, ఇప్పుడు ఆ గొప్ప కథను ఆధునిక సాంకేతికతతో, అద్భుతమైన విజువల్స్‌తో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చింది హొంబలే ఫిల్మ్స్. మహా విష్ణువు దశావతారాల ఆధారంగా పదేళ్లపాటు వరుసగా సినిమాలు చేయనున్న నేపథ్యంలో మరో నిర్మాణ సంస్థ క్లీమ్ ప్రొడక్షన్స్ తో చేతులు కలిపింది హొంబలే. మహావతార్ సినిమాటిక్ యూనివర్స్ లో భాగంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన తొలి చిత్రం మహావతార్ నరసింహ కాగా, ఇది బాక్సాఫీస్ దగ్గర వసూళ్ల వర్షం కురిపిస్తుంది. ఈ 3%ణ% యానిమేషన్ మూవీలో మొదటి నలభై నిమిషాలు, చివరి అరగంట భారీ ఎమోషనల్ హైలైట్‌గా నిలుస్తున్నాయని ప్రేక్షకులు చెబుతున్నారు. థియేటర్లలో ఈలలు, కేకలతో సందడి మామూలుగా లేదంటూ రివ్యూస్ వెల్లువెత్తుతున్నాయి. సినిమా లోని గ్రాఫిక్స్, వీఎఫ్ఎక్స్ వర్క్ ప్రపంచ స్థాయిలో ఉందన్న ప్రశంసలు వినిపిస్తున్నాయి. పురాణాలను ఆధునిక తరం పిల్లలకు అర్థమయ్యే విధంగా చెప్పే ప్రయత్నంగా ఈ మూవీ నిలుస్తోంది. తాజాగా ఈ చిత్రాన్ని వీక్షించిన ప్రభాస్ మూవీపై ప్రశంసల జల్లు కురిపించారు. పవర్ ఫుల్ విజన్‌తో మహావతార నరసింహ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన హొంబలే ఫిల్మ్ కి శుభాకాంక్షలు. సినిమా చాలా బాగుంది. యాక్షన్ సన్నివేశాలు, యానిమేషన్ రూపంలో తీర్చిదిద్దిన సన్నివేశాలు అద్భుతం. దర్శకుడు అశ్విన్ కుమార్, చిత్ర బృందానికి నా అభినందనలు అని పేర్కొన్నారు. ప్రభాస్ ఈ సినిమాపై తన అభిప్రాయం వ్యక్తం చేసినందుకు హొంబలే చిత్రబృందం కృతజ్ఞతలు తెలియజేసింది.

